S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 08 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 8 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## బీసీ రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ



- మంత్రులు అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష
- అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

**హైదరాబాద్, అక్టోబర్ 7:** బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు

మిగతా 2 లో

### హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1

## నియామకాలు

- స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీం
- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట



తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది.

2



## భీం స్ఫూర్తితోనే తెలంగాణ

- కొమురం భీం పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శం
- తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు , అడ్లూరి లక్ష్మణ్
- పోరు బిడ్డకు పోరు గడ్డపై ఘన నివాళి ■ జోడేఘాట్ జన సముద్రం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 7:** రాజ్యాధికారం కోసం కొమురం భీం సాగించిన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం కొమురంభీం 85వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ , ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ , మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా

మిగతా 2 లో



## పొన్నం VS అడ్లూరి



### పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం

- సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పీసీసీ చీఫ్
- కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి

"తెలంగాణ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమారు, పొన్నం ప్రభాకర్ మధ్య దున్నపోతు వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. పొన్నం ప్రభాకరం చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై క్షమాణ చెప్పాలని, లేదంటే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేకు లేఖ రాస్తానన్నారు."

**హైదరాబాద్, అక్టోబర్ 7:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఉద్దే శించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజ కీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌర వంగా ఉంటుందన్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉ న్నావంటే ఈ విషయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉ ంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్-అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు.

మిగతా 2 లో

### అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను

- పార్టీ ఆదేశాలు శిరోధార్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్



02



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు
- ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

02



## పార్టీ గుర్తు కోసం పిటిషన్

- హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్‌మల్లన్న
- ఎన్నికల సంఘానికి ధర్మాసనం ఆదేశాలు

02



## దేశ పాలనకే దిక్సూచి!

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

6వ పేజీలో

తుమ్మిడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

## నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు



03

## ప్రజల్లోకి వెళ్లడం తప్ప మరో మార్గం లేదు



ఆయుధాలు వీడి క్యా డర్‌ను కాపాడుకుం దామని మావోయిస్టు నేత మల్లోజుల పిలుపుని చ్చారు. 22 పేజీలతో కూడిన మరో లేఖను మల్లోజుల రిలీజ్ చేశారు.

- ఆయుధాలు వీడుదాం.. క్యాడర్‌ను కాపాడుకుందాం
- మావోయిస్టు నేత మల్లోజుల మరో సంచలన లేఖ

03



## బస్ ఛార్జీల పెంపు దారుణం

9న ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపు

03

## తెలుగు రాష్ట్రాల్లో ఐటీ సోదాలు

- 300కోట్ల దాల్ ట్రేడ్ కేసు
- హైదరాబాద్‌లో కలకలం



02

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 2





# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌కు భారీ షాక్

## కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు

## ఓటరు కార్డులు పంచడంపై కేసు నమోదు

**హైదరాబాద్, అక్టోబర్ 7:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అయ్యింది. మధురా నగర్ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి నవీన్ యాదవ్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా నవీన్ యాదవ్ ఓటర్ కార్డులను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. దీన్ని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యగా భావించిన ఎన్నికల సంఘం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నవీన్ యాదవ్ మీద బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు అయ్యింది. ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనల మీద అధికారుల సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదు అవ్వడం కాంగ్రెస్‌కు భారీ దెబ్బగా చెప్పుకొవచ్చు. నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అనుకున్నట్లు రాజకీయా వర్గాల్లో వార్తలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో నవీన్ యాదవ్‌పై కేసు నమోదు అవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే తాజాగా.. ఎన్నికల సంఘంకు ఎంపీ రఘునందన్ రావు, నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు అందజేస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన ఎన్నికల సంఘం.. నవీన్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఐటీ సోదాలు

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

**హైదరాబాద్, అక్టోబర్ 7:** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలుల వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

### హైదరాబాద్‌లో కలకలం

భాగ్యనగరంలో మరోసారి ఐటీ అధికారుల సోదాలు కలకలం రేపుతున్నాయి.. మంగళవారం ఉదయం కొండాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఇన్‌కం ట్యాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. కొండాపూర్ అపర్ణ హెూమ్స్‌లో ఉంటున్న వెంకట్ రెడ్డి అనే వ్యక్తి నివాసంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. ఇటీవల కాలంలో ఐటీ అధికారులు దూకుడు పెంచారు. పన్ను చెల్లింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న సమాచారం మేరకు కొద్ది రోజుల క్రితం ప్రముఖ బంగారం షాపు యజమానుల నివాసాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. బంగారం కొనుగోలు పన్ను చెల్లింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో ఐటీ ఆఫీసర్స్ సోదాలు చేశారు.

# హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

## స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్జిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈ నెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.



# బీసీ రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరఫున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింగ్వి, సిద్దార్థ దవేలు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి తో






ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింగ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

# పొన్నం వర్సెస్ అడ్లూరి

మొదటి పేజీ తరువాయి



ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరినీ ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

# అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను

## మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం • మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, అక్టోబర్7:** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. "పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం" అని అన్నారు. పొన్నం మాదిరిగా అహంకారంగా మాట్లాడటం తనకు రాదంటూ అడ్లూరి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆయన తన తప్పు తెలుసుకుంటారని అనుకున్నానని.. ఇప్పటికీ మారకపోతే తర్వాత జరిగే పరిణామాలకు ఆయన బాధ్యత వహించాల్సి ఉంటుందని అడ్లూరి వ్యాఖ్యానించారు.

# పార్టీ గుర్తు కోసం పిటిషన్

## హైకోర్టును ఆశ్రయించిన తీన్మార్‌మల్లన్న

## ఎన్నికల సంఘానికి ధర్మాసనం ఆదేశాలు




**హైదరాబాద్, అక్టోబర్ 7:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బీసీలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

# భీం స్ఫూర్తితోనే తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

శ్యాం నాయక్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ, కాంగ్రెస్ నాయకుడు అనిల్ గౌడ్, బాలేష్ గౌడ్, ఆదివాసి నాయకులతో కలిసి జోడేఘాట్ లోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమాధి వద్ద పూలతో నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్, ఆదివాసుల ఆత్మగౌరవం కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం అని అన్నారు. అడవి ఆదివాసుల అస్తిత్వం భావించి , అప్పటి పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేసిన మహానీయుడు కొమరం భీం అని అన్నారు. ఆయన పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆదివాసుల స్థితిగతుల పరిశోధనకై లండన్ దేశం నుండి హేమాన్ డర్ఫ్ ఎలిజబెత్ అడవి ప్రాంతానికి వచ్చి ఆదివాసుల జీవన విధానం పై అధ్యాయనం చేసి ఆదివాసుల అభివృద్ధి కొరకై తోడ్పడిన హేమాన్ డర్ఫ్ ఎలిజబెత్ ఆదివాసుల ఆత్మబంధువులుగా నిలిచిపోయారన్నారు. ప్రజా ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి , జోడేఘాట్ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పడుతుందని తెలిపారు. అదేవిధంగా కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడేఘాట్ కు అదిలాబాద్ ఎంపీ జీ నగేష్ , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఆదివాసి సంఘాల, ప్రజా సంఘాల నాయకులు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

### నివాళులర్పించిన కలెక్టర్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలంలోని జోడేఘాట్ లో మంగళవారం కొమురం భీం మనుమడు కొమరం సోనేరావు, కొమురం భీం వారసులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. పాత జెండాలు తీసి కొత్త జెండాలకు రంగులు పూసి ఎగురవేశారు. జెండాల ఎదుట జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్త , జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఏ ఎస్ పి చిత్తరంజన్ , డిఆర్ఓ లోకేశ్వరరావు , డిటిడిఓ రమాదేవి వివిధ శాఖల అధికారులు, కొమురం భీమ్ వారసులు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసుల సాంప్రదాయ ప్రకారంగా ప్రత్యేక పూజలు చేశారు. భీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కొమురం భీం మనుమడు సోనేరావు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం తలపాగా చుట్టారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ద్వారా కొమురం భీమ్ వారసులకు నూతన వస్త్రాలు అందజేసి వారిని శాలువతో ఘనంగా సత్కరించారు.

### పోలీసుల భారీ బందోబస్తు

కొమురం భీం 85వ వర్ధంతి సందర్భంగా ఎలాంటి



అవాంఛనియ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో 462 పోలీసులు పాల్గొన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 3



# పత్తి రైతులకు అండగా ఉంటాం

- సీసీఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి. రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

# ప్రజల్లోకి వెళ్లడం తప్ప.. మరో మార్గం లేదు

- ఆయుధాలు వీడుదాం.. క్యాడర్‌ను కాపాడుకుందాం
- మావోయిస్టు నేత మల్లోజుల మరో సంచలన లేఖ



**హైదరాబాద్, అక్టోబర్7 :** ఆయుధాలు వీడి క్యాడర్‌ను కాపాడుకుందామని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనూ అలియాస్ అభయ్ పిలుపునిచ్చారు. ఆయుధాలు వీడాలనేది పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు బతికుండగా తీసుకున్న నిర్ణయమేనని చెప్పారు. ఇటీవల తనకు వ్యతిరేకంగా జగన్ ఇచ్చిన ప్రకటనకు కౌంటర్‌గా 22 పేజీలతో కూడిన మరో లేఖను మల్లోజుల సోమవారం రిలీజ్ చేశారు. మావోయిస్ట్ పార్టీ ఇప్పటి వరకు కొనసాగించిన పంథా పూర్తిగా తప్పిదమని.. అనవసర త్యాగాలు వద్దని లేఖలో పేర్కొన్నారు.

### జగన్ కౌంటర్‌కు.. మల్లోజుల రీ కౌంటర్..

మావోయిస్టులు ఆయుధాలు అప్పగించి సాయుధ పోరాటాన్ని వీడాలని, దీనిపై పార్టీ సభ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ మీడియాకు బహిరంగ లేఖ రిలీజ్ చేశారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. కొద్ది రోజులకే పార్టీ తరఫున అధికార ప్రతినిధి జగన్‌లేఖ నుంచి రిలీజైంది. ఆయుధాలు వీడాలనే అంశం అభయ్ వ్యక్తిగతమని.. ఇది పార్టీ నిర్ణయం కాదని అందులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించాలని, లేకుంటే పీపుల్స్ గెరిల్లా స్వాధీనం చేసుకుంటుందని అందులో హెచ్చరించారు. దీంతో మావోయిస్టు పార్టీలో అంతర్యుద్ధం మొదలైందన్న భావన ప్రజల్లోకి వెళ్లింది. మళ్లీ ఇప్పుడు జగన్‌కు కౌంటర్ ఇస్తూ మల్లోజుల మరో లేఖ రిలీజ్‌చేశారు.

### పార్టీ పంథానే తప్పు అంటున్న మల్లోజుల

మల్లోజుల రాసిన 22 పేజీల లేఖలో సాయుధ పోరాట విరమణపై స్పష్టత ఇచ్చారు. మావోయిస్టు పార్టీ పంథానే తప్పు అని అందులో పేర్కొన్నారు. పార్టీ చేసిన కొన్ని తప్పుల వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తున్నదని, ఉద్యమం ఓటమి పాలు కాకుండా కాపాడలేకపోయామని క్షమాపణలు చెప్పారు. పార్టీ క్యాడర్‌ను కాపాడుకొని అనవసర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని చెప్పారు. తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం అంటే టీకా లాంటిదని సూచించారు. వర్తమాన ఫాసిస్టు పరిస్థితుల్లో మన లక్ష్యాన్ని నెరవేర్చలేమని అందులో మల్లోజుల పేర్కొన్నారు. ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఉద్యమంలో ఉన్నవారికి విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తామనుకోవడం సరికాదన్నారు. 'ఇన్నాళ్లు ఆ అద్భుతాలు ఎందుకు సృష్టించలేకపోయాం? అసలు మనం ఎక్కడ గాడి తప్పాం.. ఆయుధాలు వీడొద్దంటున్న వాళ్లు చెప్పాలి. అద్భుతాలు చేయడం ఇక ఎవరివల్లా కాని పని. ఆ పనే మన పార్టీ చేయగలిగి ఉంటే.. ఇవాళ ఈ పరిస్థితి వచ్చేదే కాదు. ఇప్పుడు మనలో సానుకూల మార్పు రావాలి. క్యాడర్‌ను రక్షించుకోవాలి. అనవసర త్యాగాలు వద్దు. నూతన పద్ధతిలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అని లేఖలో మల్లోజుల పేర్కొన్నారు.

### మల్లోజుల లొంగుబాటుపై జరుగుతున్న చర్చ

మల్లోజుల లేఖను బట్టి ఆయన త్వరలోనే పోలీసులకు లొంగిపోతారనే చర్చ జరుగుతున్నది. మావోయిస్టు పార్టీని వచ్చే ఏడాది మార్చి 31లోపు తుదముట్టిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించడం.. ఈ మేరకు కేంద్ర బలగాలు మావోయిస్టులను వెంటాడి ఎన్‌కౌంటర్లు చేస్తుండడం.. చాలా మంది పెద్దస్థాయిలో ఉన్న వాళ్లు కూడా ఎన్ కౌంటర్ లో చనిపోతుండడం వంటి పరిణామాలను ఆయన లేఖలో ప్రస్తావించారు. సాయుధ పోరాట విరమణపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని కూడా క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మల్లోజుల వేణుగోపాల్ త్వరలోనే లొంగిపోయే అవకాశాలున్నాయన్న చర్చకు బలం చేకూరుతున్నది.

# పీసీ ఘోష్ కమిషన్‌పై విచారణ

### 12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్, అక్టోబర్ 7:** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.



# అప్పు తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారి

### ఇంటిపై దాడిచేసి తగులబెట్టిన బాధితులు

**నల్గొండ, అక్టోబరు 7:** జనానికి మాయమాటలు చెప్పి అందరి దగ్గరా రూ. 10 కోట్లకు పైగా ఎగ్గొట్టిన సదరు ఘరానా చీటర్ ఇంటిపై బాధితుల దాడి చేశారు. ప్రజల సొమ్ములతో సుందరంగా కట్టుకున్న భవంతిని దగ్ధం చేసేందుకు ఉపక్రమించారు. ఇంటికి నిప్పంటించారు. నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రజలకి వడ్డీల ఆశ చూపి 10 కోట్లకు పైగా దోచేసి, తీరా తిరిగి సొమ్ములివ్వమంటే, వాటిని ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటిపై బాధితులు కక్ష కొద్దీ రెచ్చిపోయారు. ఇంటి అద్దాలు పగులగొట్టి, ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. కోర్టుకు పోయి ఐపీ పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ ఇంటికి ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.



# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

### 9న ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 7:** ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

### ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబరు 7:** తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.

# ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే కాళేశ్వరం మరమ్మత్తులు

### తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు

### అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, అక్టోబరు 7:** ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మ-రమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్లు రూపొందించేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడతాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి' అని ఉత్తమ్ అన్నారు.



## సంపాదకీయం



# న్యాయమూర్తులపై పని ఒత్తిడి!

మనదేశ జనాభాకు తగ్గట్లుగా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాల్సిన తక్షణ అసవరం ఉంది. ఇప్పటికే కేసుల సంఖ్యపెరుగుతోంది. ఒక్కో కేసుకు దశాబ్దాల సమయం పడుతోంది. న్యాయమూర్తులపై ఒత్తిడి పెరుగుతోంది. రోజువారీ కేసులకే సమయం సరిపోవడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న మనదేశంలో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులు సరిపోతారా.. అనేది కీలక ప్రశ్న. ఇక హైకోర్టుల్లో 63 లక్షలకుపైగా, దిగువ కోర్టుల్లో దాదాపు ఐదు కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ కేసులు కొండలా పేరుకుపోవడం ఆందోళనకరం. అత్యున్నత న్యాయస్థానం చరిత్రలోనే ఎన్నడూలేనంత అత్యధికంగా 88,417 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయం జరగకపోవడమే అనేది ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎందుకంటే అండర్ ట్రయల్ ఖైదీలు కేసులు తెమలక ఏళ్లుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. న్యాయం కోసం కోర్టు మెట్లు ఎక్కినా ఏళ్లతరబడి కేసులు తెమలడం లేదు. రాజకీయ కేసులు తప్ప క్రిమినల్ తదితర కేసులు తేల్చడం లేదు. ఈ క్రమంలో న్యాయమూర్తుల సంఖ్యను పెంచాలి. సుప్రీం కోర్టు బెంచ్‌లను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలి. కోర్టుల్లో తగినంతమంది న్యాయమూర్తులను, సిబ్బందిని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. లోక్ అదాలత్‌లు లాంటివి నిర్వహించి ఇరుపక్షాలు అంగీకరించిన కేసులను పరిష్కరిస్తే కోర్టులపై ఒత్తిడి తగ్గుతుంది. తీర్పులకు సమయం నిర్దేశిరచాలనే వాదన కూడా వుంది. న్యాయస్థానాలకు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన కేంద్రం అనేక సందర్భాల్లో అడ్డుపడటం, అడ్డగోలుగా విమర్శలు చేయడం పరిపాటిగా వుంది. న్యాయమూర్తుల నియామకానికి ప్రత్యేకంగా ఒక జ్యుడీషియల్ కమిషన్ ఉండాలన్న చర్చ చాలాకాలంగా వుంది. అయితే నేడు కొలీజియం వ్యవస్థ ఆ బాధ్యత నిర్వహిస్తోంది. కాని కేంద్రప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం నియామకాలను తీవ్రంగా జాప్యం చేస్తోంది. ఏవో సాకులు చూపి తిరస్కరిస్తోంది. ఇంకొన్ని సందర్భాల్లో కొలీజియం, కేంద్ర న్యాయశాఖ మధ్య వివాదాస్పదం అవుతున్నవే వున్నాయి. భారత రాజ్యాంగం, పాలన, శాసన, న్యాయ వ్యవస్థల మధ్య స్పష్టమైన లక్ష్మణరేఖలను నిర్దేశించింది. పాలకులు వాటిని ఉల్లంఘించిన సందర్భాల్లోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. నాగరిక సమాజంలో సత్వర న్యాయం అందించడం వ్యవస్థ బాధ్యత. అందుకోసం సుప్రీంకోర్టు తీసుకుంటున్న చొరవకు కేంద్రం వీలైనంత తోడ్పాటు నందించాలి. అప్పుడే పెండింగ్‌కు అడ్డుకట్టపడటంతోపాటు సత్వర న్యాయం అందేందుకు అవకాశముంటుంది. ఎందుకంటే ఇటీవల హైదరాబాద్ జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీ కేసులో దాదాపు 17 ఏళ్ల నిరీక్షణ తరవాత పరస్పర విరుద్ద తీర్పులు వచ్చాయి. జస్టిస్ ఎన్‌వి రమణ ఇచ్చిన తీర్పుకు భిన్నంగా మళ్లీ తదుపరి సిజెఐ తీర్పు వచ్చింది. దీనిపై అప్పీల్‌కు వెళితే కేసును కొట్టివేశారు. ఇది సమాజంలో ఓ పేదవర్గాల కోసం ప్రభుత్వం అనుసరించి గృహ సంబంధ విషయం. దీంతో జర్నలిస్టులు రోడ్డున పడ్డారు. ఇందులోని మెరిట్స్‌ను గుర్తించక పోవడంతో జర్నలిస్టులు ఆందోళనకు కారణమయ్యింది. కేసులో ప్రభుత్వం కూడా గట్టిగా వాదనలు ఇవ్వలేకపోయింది. జర్నలిస్టులకు 17 ఏళ్ల క్రితం ఎందుకు ఇంటి స్థలాలు ఇవ్వాల్సి వచ్చిందో ధర్మాసనం ముందుంచ లేపోయింది. కేసు వేసిన వారు సైతం జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను తెలుసు కోకుండా కోర్టుకు వెళ్లారు. ఇదంతా ఎందుకుంటే కేసు ఏదాదిలోనే తేలివుంటే సమస్య వచ్చేది కాదు. అప్పుడే ప్రభుత్వాలు తగిని నిర్నయాలు తీసుకునే వీలుండేది. కేవలం కోర్టుల్లో దశాబ్దన్నరం కాలంగా నలిగిపోచి చివరకు అన్యాయం జరగడంతో తమ సమస్యలపై నిరాహార దీక్షలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం లోపం కూడా ఉంది. అందుకే కేసులు సత్వరంగా పరిష్కారం కావాలంటే న్యాయమూర్తుల సంఖ్యను ఇప్పుడున్న దానికి కనీసం పదివంతులు పెంచాలి. అప్పుడు త్వరగా పరిష్కారం దక్కుతుంది. జైళ్లలో మగ్గుతున్న ఎందరికో ఊరట కలుగుతుంది. లేకుంటే కేసులు తేలకుండానే ట్రయల్ ఖైదీలు జైళ్లల్లో మగ్గాల్సి వస్తోంది. జాతీయ జ్యుడీషియల్ గ్రిడ్ ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం 69,605 సివిల్, 18,887 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు 2020 వేసవి సెలవుల సమయంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారు. ప్రస్తుత సిజెఐ బిఆర్ గవారు వేసవి సెలవుల్లోనూ పాక్షికంగా పనిచేసే పద్ధతిని తీసుకొచ్చారు. కొల్‌కతా, మహారాష్ట్ర హైకోర్టుల్లో కేసుల పెండింగ్ అత్యధికంగా ఉంది. జనాభాతో పోల్చితే న్యాయమూర్తుల నిష్పత్తి ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే మనదేశంలోనే అత్యంత తక్కువగా ఉండటం కేసుల పెండింగ్‌కు కారణమవుతోందన్న వాదన ఉంది. . అమెరికాలాంటి దేశాల్లో సగటున ప్రతి 10 లక్షల జనాభాకు 150 మంది వరకూ న్యాయమూర్తులుండగా, మన దేశంలో 21 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. కోర్టుల్లో కేసులు భారీగా పెరిగిపోవడానికి అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ కేసులతో న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. దేశంలో కార్పొరేట్, అవినీతి, నేరగ్రస్థ రాజకీయాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. చట్టసభల సభ్యుల్లో 45 శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాధాన్యతా క్రమంలో చట్ట సభల సభ్యులు, అధికారులపై కేసులను పరిష్కరించడం కూడా అత్యవసరం. ఇక ఇతర కారణాల విషయానికి వస్తే న్యాయవాదులు తరచూ వాయిదాలు కోరడం, స్థానికంగా పరిష్కరించదగినవి కూడా కోర్టులకు తీసుకురావడం తదితర కారణాల వల్ల అసంఖ్యాకంగా కేసులు పెరిగిపోతున్నాయి. రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలు సివిల్ కేసుల విషయంలో వినియోగించుకుని సుదీర్ఘకాలంగా వాయిదాలున్న కేసుల సంగతి తేల్చాలనే సూచన ఉంది. ఏదేమయినా ఈ విషయంలో కేంద్రం ఇక ఎంతమాత్రం ఉపేక్షించకుండా హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్యను పెంచి , కేసుల సత్వర పరిష్కారం కోసం ప్రయత్నం చేయాల్సి ఉంది.

# పారదర్శకంగా విమాన ప్రమాద దర్యాప్తు


- ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : అహ్మదాబాద్‌లో** చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాత దర్యాప్తు సాగుతోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. దర్యాప్తుపై వస్తోన్న ఆందోళనలను రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. దర్యాప్తులో ఎటువంటి అవకతవకలు జరగడం లేదని.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరుగుతోందన్నారు. విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఇచ్చిన ప్రాథమిక నివేదికపై విమర్శల నేపథ్యంలో కేంద్ర మంత్రి ఇలా స్పందించారు. విమాన ప్రమాదాల వ్యవహారాలను చూసే బాధ్యత ఏఏఐబీది. కేవలం వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. ఎవరి ప్రభావం దీనిపై ఉండదు. నిబంధనల ప్రకారం.. పారదర్శకంగా, స్వతంత్ర పద్ధతిలో దర్యాప్తు జరుగుతోంది. ప్రాథమిక నివేదికపై వ్యాఖ్యలు చేయడం తొందరపాటే అవుతుంది. అసలేం జరిగిందనే విషయంపై స్పష్టత రావాలంటే తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాల్సిందేనని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దిల్లీలో ఓ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విలేకరులతో మాట్లాడారు. దేశంలోని అన్ని బోయింగ్ 787 విమానాల్లో క్షుణ్నంగా తనిఖీలు చేయాలని, ఎలక్ట్రికల్ వ్యవస్థల పనితీరుపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ 'ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్(ఎఫ్ఐపీ)' ఇటీవల డీజీసీఏకు లేఖ కూడా రాసిన విషయం తెలిసిందే. బోయింగ్ విమానాల్లోని భద్రత ప్రమాణాలపై గతంలోనూ తాము ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని అందులో గుర్తు చేసింది. ఈ క్రమంలోనే పౌర విమానయాన శాఖ మంత్రి క్లారిటీ ఇచ్చారు.

# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## ప్రకటించిన నోబెల్ కమిటీ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డను సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల (శ్రీ1.2 మిలియన్లు) బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకో నున్నారు. ఇప్పటికే తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశిరచారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.



# రూ.1,23,850

## బంగారం ధరలు మరింత ప్రియం • మళ్లీ పెరిగిన ధర

**హైదరాబాద్, అక్టోబర్ 7:** బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పసిడి పరుగులు ఆగడం లేదు. ప్రతిరోజు సరికొత్త గరిష్టాలకు చేరుకుంటూ రికార్డులు నమోదు చేస్తోంది. తాజాగా బంగారం ధర మళ్లీ పెరిగింది. క్రమంగా రోజురోజుకు పెరుగుతూ లక్షన్నరకు చేరువగా పరుగులు తీస్తోంది. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1,23,850కి చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,11,500గా ఉంది. వెండి కిలో రూ.1,54,350కి చేరింది. సోమవారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,460 ఉండగా.. మంగళవారం మరో రూ.390 పెరిగింది. కిలో వెండి ధర రూ.1,54,200 ఉండగా.. తాజాగా మరో రూ.150 పెరిగి రూ.1,54,350కి చేరింది. అమెరికా షట్‌డౌన్ కొనసాగడం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను ఈ ఏడాదిలో మరింత తగ్గిస్తుందనే అంచనాల నేపథ్యంలో ఇన్వెస్టర్ల తమ నిధులను బంగారం, వెండిపైకి మళ్లించడం ఈ పరిస్థితికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. పండగల సీజన్ కావడం, అంతర్జాతీయంగా మార్కెట్ల అస్థిరత, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి పతనం బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. వెండి కిలో రూ.2 లక్షలకు చేరే అవకాశం ఉందని ఇటీవల మార్కెట్ పండితులు అంచనా వేసిన సంగతి తెలిసిందే.

# ఆప్ నేత కేజ్రీవాల్‌కు ఊరట



• ఢిల్లీ లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళా కేటాయింపు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 :** ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్రం ఎట్టకేలకు అధికారిక నివాసం కేటాయించింది. ఇకపై 95, లోధి ఎస్టేట్‌లో టైప్ 7 బంగళాలో ఆయన ఉండనున్నారు. దిల్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం గత ఏడాది అక్టోబరులో ఆయన సీఎం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. దిల్లీలో మాజీ ముఖ్యమంత్రులకు ప్రభుత్వ వసతి కేటాయించే నిబంధన లేదు. దీంతో ఆయన ఆప్ రాజ్యసభ ఎంపీ అశోక్ మిత్తల్‌కు కేటాయించిన లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగళాలో తాత్కాలికంగా ఉంటున్నారు. ఈక్రమంలోనే గుర్తింపుపొందిన జాతీయ పార్టీ అధ్యక్షుడిగా కేజ్రీవాల్‌కు తగిన నివాసం కేటాయించాలంటూ ఆప్ న్యాయపోరాటం చేసింది. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్రం నూతన బంగళాను కేటాయించింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన 35, లోధి ఎస్టేట్‌లోని బంగళాను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆప్ కోరింది. కానీ, దాన్ని జులైలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీకి కేటాయించింది. కేజీవ్రాల్‌కు ఇప్పుడు కొత్తగా కేటాయించిన ఇంట్లో గతంలో భాజపా నేత, జాతీయ మైనారిటీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఇక్బాల్ సింగ్ లాల్‌పుర ఉండేవారు.నూతన నివాసాన్ని కేజీవ్రాల్ దంపతులు ఇప్పటికే పరిశీలించినట్లు సమాచారం. పక్కనే ఉన్న 97వ భవనంలో ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఉంటున్నారు. ఇదిలాఉండగా.. సీఎంగా ఉన్నప్పుడు సివిల్ లైన్స్ ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్డులోని ఆరో నంబరు బంగళాను కేజ్రీవాల్ అధికార నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి అనేక హంగులు చేసి పునర్నిర్మించారు. ఇందులో ఎంతో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా విమర్శలు గుప్పించింది. ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా మలచుకుంది. ఇప్పుడు ఈ భవనాన్ని ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌గా మార్చాలని దిల్లీ లోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.



# 60కోట్ల మోసం కేసులో విచారణ

## ముంబై పోలీస్ విచారణకు శిల్పాశెట్టి

**ముంబై, అక్టోబర్ 7:** ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చే వరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 5



# దేశ పాలనకే దిక్సూచి!

## ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

(ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ 9640466464)



ఆదిలాబాద్ జిల్లా తలరాతను కలెక్టర్ రాజర్షి షా (ఐఏఎస్) సమూలంగా మార్చేశారు. ఈ జిల్లాపై గతంలో ఉన్న వెనుకబాటుతనం ముద్ర చెరిగిపోయిందిబీ నేడు ఇది పరిపాలనలో దేశం అనుసరించదగిన గొప్ప విజయగాథగా రికార్డ్ అయింది. ఐఐటీ విశ్లేషణాత్మక మేధస్సుతో కూడిన ఆయన దార్శనిక నాయకత్వమే దీనికి వెన్నెముక. నీటి సంరక్షణపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టిన 'జల సంకల్పం' ద్వారా జిల్లాకు భారీగా ₹2 కోట్ల జాతీయ అవార్డు దక్కింది. జల సంచయ జన భాగీదారీ (JSJB) పథకంలో ఇది జాతీయ స్థాయిలో (జోన్ 3) అగ్రస్థానం సాధించింది. అదే సమయంలో, పారదర్శకత సహా నైతిక పాలనకు ఆయనకు ఉత్తమ ఎన్నికల నిర్వహణ అవార్డు లభించింది. 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం నుంచి నార్నూర్ ఆకాంక్షా బ్లాక్లో సాధించిన అద్భుత ప్రగతి వరకు, ఆయన పర్యవేక్షణలోని ప్రతి కార్యక్రమం నిబద్ధత గల నాయకత్వం మరియు చురుకైన ప్రజా భాగస్వామ్యం మధ్య ఉన్న సమన్వయానికి నిదర్శనం. ఈ విజయాల ద్వారా ఈ ప్రాంతంపై దేశం దృష్టిని విజయవంతంగా మళ్లించగలిగారు.

### జల సంకల్పం: ఇంజనీరింగ్ ప్లానింగ్‌తో లీకేజీకి చెక్

ఐఐటీ కాన్పూర్ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తిచేసిన కలెక్టర్ షా యొక్క శాస్త్రీయ విధానం, నీటి వృద్ధి ప్రయత్నాలను విజయవంతం చేయడంలో కీలకంగా నిలిచింది. కేవలం ఆఫీసుకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయిలో నాయకుడిగా వ్యవహరించిన ఆయన, లక్ష్యంగా పెట్టుకున్న 98,693 నీటి సంరక్షణ పనులలో నిధులు ఏమాత్రం వృథా కాకుండా పక్కా ప్రణాళికతో పర్యవేక్షించారు. ప్రతి ఒక్క ప్రాజెక్టును జియో-ట్యాగ్ చేయడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం కోసం జాతీయ ప్రమాణాన్ని నెలకొల్పారు. బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్‌లు, చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, అదనంగా వినూత్నమైన మ్యాజిక్ సోక్ పిట్‌లు వంటి సాంకేతిక పరిష్కారాలను అమలు చేయడంతో భూగర్భ జల మట్టాలు అనూహ్యంగా పెరిగాయి. ఈ ప్రత్యేక 'జల ధ్యానం' ఆదిలాబాద్‌ను స్థిరమైన వ్యవసాయానికి ఒక మోడల్‌గా మార్చింది. భరించలేని వేసవిలోనూ పొలాలు పచ్చగా, ఉత్పాదకంగా ఉండేలా, తద్వారా జిల్లా పర్యావరణ సహా ఆర్థిక భవిష్యత్తును పటిష్టం చేశారు.



### నార్నూర్ మోడల్: సామాజిక విప్లవానికి స్ఫూర్తి

అత్యంత లోతైన సామాజిక మార్పు నార్నూర్‌లో రికార్డ్ అయింది. ఈ గిరిజన ప్రాంతం కేవలం రెండేళ్లలో దేశానికే ఆదర్శంగా ఎదిగింది. నార్నూర్ ఆకాంక్షా బ్లాక్ ప్రోగ్రామ్‌లో టాప్ 5లో స్థానం దక్కించుకోవడమే కాక, ప్రధానమంత్రి ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు 2024ను, దానితో పాటు ₹20 లక్షల నగదు బహుమతిని గెలుచుకుంది. డెల్టా ర్యాంకింగ్స్‌లో దాని అత్యుత్తమ పనితీరు కూడా ₹1 కోటి బహుమతిని తెచ్చిపెట్టింది. ఆగస్టు 2, 2025న, సంపూర్ణత అభియాన్ కింద ఆరు చాదీూ సూచికలలో 100% సంతృప్తత సాధించినందుకు గవర్నర్ నుండి గోల్డ్ మెడల్ అందుకున్న తెలంగాణలోని ఏకైక బ్లాక్‌గా ఇది నిలిచింది. నిజమైన ప్రజా భాగస్వామ్యం, నార్నూర్ మానిటరింగ్ యాప్ ద్వారా నిజ-సమయ పర్యవేక్షణతో కూడిన ఈ విజయం, 100% సురక్షిత ప్రసవాలు, తీవ్ర రక్తహీనత కేసులను సున్నాకు తగ్గించడం వంటి నాటకీయ సామాజిక మార్పునకు దారితీసింది. నార్నూర్ మోడల్ దేశవ్యాప్తంగా ప్రదర్శించబడుతూ, అన్ని జిల్లాలకు ప్రేరణగా నిలుస్తోంది.



### కలెక్టర్ షా ఆధ్వర్యంలో ఆదిలాబాద్ సాధించిన అద్భుతమైన విజయం

ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల విశ్వాసాన్ని విజయవంతంగా పునరుద్ధరించింది. ఇది భారతదేశం అంతటా పాలన కోసం ఒక అనివార్యమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తోంది. 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం, ఇది 20 నిమిషాల రోజువారీ ఆరోగ్య తరగతులను తప్పనిసరి చేయడంతో పాటు, విద్యార్థులను 'ఆరోగ్య రాయబారులుగా' శక్తివంతం చేసింది, ప్రతిష్టాత్మకమైన స్కోచ్ గవర్నెన్స్ అవార్డును అందుకుంది. దీని టూల్‌కిట్ దేశవ్యాప్త అనుకరణ కోసం www.aarogyapatashala.inలో అందుబాటులో ఉంది. అంతేకాకుండా, మండల స్థాయిలో ప్రజావాణి వ్యవస్థ ద్వారా ఫిర్యాదుల పరిష్కారాన్ని వ్యూహాత్మకంగా వికేంద్రీకరించడం వలన పరిపాలన పౌరులకు మరింత చేరువైంది, తద్వారా ప్రజల విశ్వాసం నాటకీయంగా పెరిగింది. కలెక్టర్ రాజర్షి షా నిజంగా ఒక పరివర్తనాత్మక మార్గదర్శి. దృఢ సంకల్పంతో కూడిన నాయకత్వం, చిత్తశుద్ధి, అదనంగా చురుకైన పౌర భాగస్వామ్యం కలిసి వచ్చినప్పుడు, ఏ ప్రాంతం యొక్క విధిని అయినా అద్భుతంగా తిరగరాయవచ్చని ఆయన నిస్సందేహంగా నిరూపించారు. ఇది భారతదేశ భవిష్యత్తు పాలనా వ్యవస్థకు శక్తివంతమైన స్వర్ణమానకాన్ని నిర్దేశిస్తోంది.



## భారీగా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**విదేశాలకు తరలించే క్రమంలో ఢిల్లీ పోలీసుల దాడి**



**న్యూఢిల్లీ,అక్టోబరు 7:** ఢిల్లీలో పోలీసులు భారీగా ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నారు. దాదాపు 10 టన్నుల దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6 కోట్లు వరకూ ఉంటుందని తెలిపారు. చైనాతోపాటు ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసేందుకుగానూ.. వాటిని తిరుపతి నుంచి దేశ రాజధానికి తరలించినట్లు తెలుస్తోందన్నారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించిన ఓ కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇచ్చిన నిఘా సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు ఢిల్లీ సౌత్ ఈస్ట్ డీసీపీ హేమంత్ తివారీ వెల్లడించారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించి తిరుపతిలో ఓ కేసు నమోదైంది. అక్కడి పోలీసుల దర్యాప్తులో భాగంగా.. వాటిని ఢిల్లీకి అక్రమంగా తరలించినట్లు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా.. ఢిల్లీ పోలీస్ ఎస్‌టీఎఫ్, ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లు కలిసి ఢిల్లీ తుగ్లకాబాద్‌లోని ఒక గోదాంలో తనిఖీలు చేపట్టాయి. ఎర్రచందనం నిల్వలను స్వాధీనం చేసుకున్నాయి' అని డీసీపీ హేమంత్ తివారీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఇర్ఫాన్, మహారాష్ట్రకు చెందిన అమిత్ సంపత్ పవార్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితులకు అంతర్జాతీయ ముఠాతో సంబంధాలు ఉన్నాయన్నారు.

## రైలు నుంచి అన్నదమ్ముల తోసివేత

**ఒకరు మృతి..ప్రణాపాయంలో మరొకరు**

**హైదరాబాద్,అక్టోబరు7:** హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళుతున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో తాజాగా షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు అన్నదమ్ముల్ని తోటి ప్రయాణికుడు రైలు నుంచి కిందకు తోసేయడంతో ఒకరు మరణించగా మరొకరు కోమాలోకి వెళ్లిపోయారు. ఘట్‌కేసర్ వద్ద ఈ దారుణం జరిగింది. బాధితులను మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్వాని సోదరులుగా పోలీసులు గుర్తించారు. అన్నకు 33 ఏళు్ల, తమ్ముడికి 30 ఏళ్లు అని చెప్పారు. వారి మధ్య ఘర్షణకు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన తమ్ముడు అక్కడికక్కడే మృతి చెందగా అన్న కోమాలోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం అతడికి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సికింద్రాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## స్టాక్ మార్కెట్‌లో వరుస లాభాలు



**ముంబయి,అక్టోబర్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు సూచీలకు బలాన్ని ఇచ్చాయి. క్యూ2 ఫలితాల సీజన్ ప్రారంభం వేళ ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది. ఈ కారణంగా సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 81,883.95 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,790.12) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,309.56 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో లాభాల స్వీకరణతో 136.63 పాయింట్ల లాభంతో 81,926.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 30.65 పాయింట్ల లాభపడి 25,108.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.78గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ట్రెంట్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.34 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3957 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 6



# విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించిన పరిగి "షీ" టీమ్ పోలీసులు




**పరిగి మున్సిపాలిటీ (మం)అక్టోబర్,07 (సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారంవికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధి లోని రూప్ ఖాన్ పేట జెడ్. పి.హెచ్.ఎస్. పాఠశాల లో సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.మహిళ పై జరుగుతున్న నేరాలు.నిర్భయ చట్టం, గురించి.100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు.బాల్య వివాహాలు.బాల కార్మిక వ్యవస్థ.కమ్యూనిటీ పోలిసింగ్.మానవ అక్రమ రవాణా.మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు.గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం.:1930 పై అవగాహన.వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్. పి .హెచ్. ఎస్ పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయుడు దశరథం అధ్యాపక బృందం,విద్యార్థులు, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహణ

- మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో వాల్మీకి
- మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్, అక్టోబర్,07(సమయం న్యూస్) :** మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి వాల్మీకి మన దేశానికి ఆదర్శప్రాయమైన కవి, ఆధ్యాత్మిక గురువుగా నిలిచారు. ఆయన రామాయణాన్ని రచించి సత్యం,ధర్మం,న్యాయం, నిష్కామ సేవ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పారు.ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధతతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం, అక్టోబర్ 7 : ( సమయం న్యూస్ ) :** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపు కోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణరెడ్డి సతీమణి పార్థివాదేహానికి వేసి నివాళులు



**పెద్దముల్ మండలంఅక్టోబర్,07(సమయం న్యూస్) :** మంగళవారం రోజున వికారాబాద్ జిల్లా తాండూరు నియో జకవర్గం పెద్దేముల్ మండల్ గాజీపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ పశుగానాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి సతీమణి మణెమ్మ పార్థివాదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మణెమ్మ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి తెలిపి కుమారులు పి. వేణుగోపాల్ రెడ్డి,రాంచంద్రారెడ్డి రెడ్డి లకు మనోధైర్యం తెలిపిన మహేందర్ రెడ్డి వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మారేపల్లి మాజీ సర్పంచ్ పట్లోళ్ళ బల్వంత్ రెడ్డి,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్ పటేల్,మాజీ సర్పంచ్ నక్కల బంధయ్య ,శివానందం నర్సిములు,మాజీ వైస్ ఎంపీపీ గొల్ల లక్ష్మణ్, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గేమ్య నాయక్, మాజీ సర్పంచ్ మధు,బిర్కెట్ రఘు, శివానంద్ మడపతి, అయ్యుబ్ ఖాన్, సిద్ధా అయ్యా మరియు పాల్గొన్నారు

# చీఫ్ జస్టీస్ బిఆర్‌పై దాడి దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదం

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్




**ఖమ్మం, అక్టోబర్7: ( సమయం న్యూస్ ) :** భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పటాన్ని కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మంచి కంటి ఫంక్షన్ హాల్ నుండి ఎన్నెస్పీ క్యాంప్ గేట్ వరకు కండ్లకు నల్ల గంతలను ధరించి నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నిన్న సుప్రీంకోర్టులో జరిగిన ఈ దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలిక్కి పాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగానే చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం, దేవుళ్ళు, సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీలు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేను పూజించాలని చెప్పే సనాతన భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులుగా తయారయ్యి ఇలాంటి దుశ్చర్యలకు, దాడులకు పూనుకుంటున్నారని, ఇదీ దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. సి జే ఐ పై మనువాద ముసుగులో జరిపిన దాడి పట్ల ఆర్ఆర్ఎస్ చీఫ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, బోట్ల సాగర్, ఎస్ కె సైదులు, కర్లకుంట నరేష్, సి హెచ్ వీరభద్రం, వెల్తూరు రామనాథం, బాలు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరి మార్క్ : 20 మందితో బిజెపి నూతన జిల్లా కార్య వర్గం

**ఖమ్మం, అక్టోబర్ 7 : సమయం న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, అలాగే ఐటీ, సోషల్ మీడియా, మీడియా కన్వీనర్, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలతో తనదైన బృందం ను ప్రకటించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి వెళ్లి , బీజేపీ సిద్ధాంతాలను వివరిస్తూ ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేలా అందరం కలసి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ – ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఇలా ఉంది జిల్లా ఉపాధ్యక్షుడులు వీరవెల్లి రాజేష్ , సుదర్శన్ మిశ్రా, బానోత్ రవి రాథోడ్ , నకిరకంటి వీరభద్రం , బట్టు వీరంరాజు , బందారు నరేష్జిల్లా ప్రధాన కార్యదర్శి లు గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు జిల్లా కార్యదర్శి లు పమ్మి అనితకుంచం కృష్ణరావు ,తమ్మెర రాజిని రెడ్డి, రామసెట్టి నాగేశ్వరరావు , తోండేపు సాయి దేశ్వరరావు , పల నాగ సురేందర్ రెడ్డి,కోశాధికారి కోనతం లక్ష్మీనారాయణ,మీడియా కన్వీనర్ నెల్లూరి బేనర్జీ , సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కంధుల శ్రీకృష్ణ , ఐటీ ఇన్‌చార్జ్ – బోయినపల్లి సురేష్ , కార్యాలయ కార్యదర్శి – నక్కల రవి గౌడ్ ల ఎంపికలో నెల్లూరి తనదైన మార్క్ ను ప్రదర్శించారు.నూతనంగా నియమితులైన సభ్యులందరికీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పునాదులు గ్రామ స్థాయిలో మరింత బలపడేలా ఈ బృందం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# మద్దూరు మున్సిపాలిటీ లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**మద్దూరు (మం)అక్టోబర్,07(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మున్సిపాలిటీలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం జయంతి ఉత్సవాలను మున్సిపల్ సిబ్బంది తో కలిసి జరుపుకోవడం జరిగిందని మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

ఇందిరాపార్క్ చౌరస్తా లో ఉదయం పూట ఎదురుచూస్తున్న

# రోజువారీ శ్రామికులపై దృష్టి సారించే అవష్యకత ఉంది

- వివిధ కమ్యూనిటీ సంఘాల నాయకులు
- రోజువారీ శ్రామికులకి అండగా ఉండాలి:NC సంతోష్



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 7 :** ప్రతిరోజు వందలాది శ్రామికులు సరియైన ఉపాధి అవకాశాలు లేక, ఉన్న కాస్త కొద్దో గొప్పో అవకాశాలు లోకల్ నాన్ లోకల్ తగాదాలతో మంచి నైపుణ్యం ఉన్న మాట్లాడే శక్తి లేఖ వెనకబడుతున్నారని రోజు గడవడమే కష్టంగా మారుతుందని దృష్టికి రావడంతో మునిసిపల్ కమీషనర్ గారిని కలిసి ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వివిధ NGO సంఘాలతో మాట్లాడి అలాగే ప్రభుత్వం నుండి ఉన్నటువంటి అర్గనైజేషన్ ద్వారా రోజువారీ శ్రామికుల డేటా మరియు వారి నైపుణ్యాన్ని( ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మేస్త్రి, లేబర్ పెంచి అలాగే వారికి డిజిటల్ సాక్షరత నైపుణ్యాన్ని జోడించి అట్టి వివరాలు అన్ని పొందు పరిచి (పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్) ద్వారా సెంట్రలైజ్ సిస్టం ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా శ్రామికుల నైపుణ్యాన్ని ప్రజలు వినియోగించుకునే విధంగా చేస్తే అటు మునిసిపాలిటి కి మరియు శ్రామికులకి ఇటు ప్రజలకు లబ్ది చేకూరె అవకాశం ఉంటుందని కమిషనర్ బాలకృష్ణ గారిని పద్మశాలి సంఘము అధ్యక్షులు రాజారామ్, మాజీ కౌన్సిలర్ చందు, షిరిడి సాయిబాబా ఆలయ బాధ్యులు అమరేందర్ వైశ్య పెద్దలు అత్తెల్లి లక్ష్మయ్య, నేతి శ్రీనివాస్, కైలాస ప్రభాకర్, అయిత సత్యం, దొంతుల సత్యనారాయణ, గౌడ సంఘము యువ నాయకులు బొజ్జ రవి, అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, మెంబర్ నరేందర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఇదే సందర్భంలో గజ్వెల్ లో అంత్యేష్టి ఏర్పాటుకు మునిసిపల్ అథారిటీ నుండి పూర్తి సహకారం అందివ్వాలని కోరడమైనది.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 7



# మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన నివాళులు

**- జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి(ఐపిఎస్)**

**వికారాబాద్, అక్టోబర్,07(సమయం న్యూస్) :** మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని,మంగళవారం వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ఎస్పీ కె.నారాయణరెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. “ఆది కవిగా ప్రసిద్ధి చెందిన మహర్షి వాల్మీకి రచించిన ‘రామాయణం’ కేవలం ఒక ఇతిహాసం కాదు, అది సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుంది. ఈ పవిత్ర గ్రంథం అనాదిగా సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తుంది,” అని తెలిపినారు.ప్రజలకు సేవ చేస్తూ బాధ్యతాయుతమైన జీవనం గడపడానికి, నిస్వార్థ సేవకు వాల్మీకి మహర్షి ఆశయాలే మనకు మార్గదర్శకమని ఎస్పీ తెలిపినారు.ఈ నివాళి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏ ఓ ఖాజ ఖాయిమోద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ డి.వి.పి. రాజు, ఆర్ఐ లు డేవిడ్, అంజాత్ పాషా తో పాటు పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది మరియు కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.







# నేడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమావేశం.



**మద్దూరు మున్సిపాలిటీ (మం)అక్టోబర్,07,(సమయం న్యూస్) :** నేడు (బుధవారం) నారా యణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఈ క్రింది కార్యక్రమాలలో పాల్గొం టారు.మధ్యాహ్నం 02:00 గం. మద్దూర్ మండల కేంద్రం లోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మద్దూర్, కొత్తపల్లి మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పా ల్గొంటారు.కావున ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,మాజీ ప్రజప్రతినిధులు పాల్గొనాల్సిందిగా కోరుకుంటున్నాము.

# రామారంలో ప్రపంచ పత్తి దినోత్సవం



**రాయపోల్,అక్టోబర్ 7:** భారత నవ నిర్మాణ సంస్థ మరియు బెటర్ కాటన్ ఆధ్వర్యంలో రాయపోల్ మండలం రామారం గ్రామంలో మంగళవారం ప్రపంచ పత్తి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న జరుపుకునే ఈ దినోత్సవం ద్వారా పత్తి పంట ప్రాముఖ్యతను గుర్తుచేసుకోవడంతో పాటు రైతుల కృషిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పత్తి పంట ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు జీవనాధారంగా నిలుస్తోందన్నారు.పత్తి వ్యవసాయం నుండి వస్త్ర పరిశ్రమ వరకు అనేక రంగాలకు ఉపాధి కల్పిస్తుందన్నారు.పత్తిని ‘వైట్ గోల్డ్’గా పిలిచే కారణం రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమేనని తెలిపారు.2019లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో మొదటిసారిగా ప్రపంచ పత్తి దినోత్సవం ప్రారంభమైందన్నారు.ఈ దినోత్సవం ఉద్దేశ్యం పత్తి పంట ప్రాధాన్యతను ప్రపంచానికి తెలియజేయడం, పత్తి రైతులను శక్తివంతం చేయడం,మరియు సుస్థిర పత్తి ఉత్పత్తిని ప్రోత్సహించడం అని పేర్కొన్నారు.భారతదేశం ప్రపంచంలో అగ్రగామి పత్తి ఉత్పత్తి దేశాలలో ఒకటిగా నిలుస్తున్నదని, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలు పత్తి ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు.పత్తి వలన వస్త్రాలతో పాటు పత్తి విత్తన నూనె, పశు వుల ఆహారం వంటి అనేక ఉత్పత్తులు లభిస్తాయని, పత్తి సహజమైన, బయోడిగ్రేడబుల్ పంట కావడంతో పర్యావరణానికి మేలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసిఐ రైతులు, కో-ఫార్మర్స్, ప్రాజెక్ట్ మేనేజర్ కల్పన, ఈ కోఆర్డినేటర్ భాస్కర్, ఫీల్డ్ ఫెసిలిటేటర్లు కర్ణాకర్, శ్రీకాంత్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ అంశంపై. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
- బిజెపి ద్వంద నీతి, కుట్రలపై ప్రజలను చైతన్యం చేస్తాం
- జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 7 :** 42 శాతం రిజర్వేషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 శాతానికి పైగా బలహీన వర్గాల జనాభా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం జాగృతి ఉద్యమించి బలహీన వర్గాల ప్రజల్లో కదలిక తెచ్చినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో వారి నుండి సంపూర్ణ మద్దతు దక్కుతున్నట్లు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు నిర్ణయంలో కాంగ్రెస్ తన వంతు పాత్ర పోషించగా, బిజెపి మాత్రం ద్వంద నీతి ప్రదర్శిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ పై బిజెపి పార్టీ చీఫ్ మాట్లాడిన తీరు సిగ్గుచేటుగా ఉందని, మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూనే పార్లమెంటులో స్పందన లేకపోవడం, గవర్నర్ వద్ద బిల్లు పెండింగులో ఉండడం ద్వారా బిజెపి కుటిల యత్నాలు ప్రజలు గ్రహిస్తున్నట్లు చెప్పారు. కాగా 42 శాతం రిజర్వేషన్ పై ఈనెల 8వ తేదీన హైకోర్టులో విచారణ జరగుతున్నందున కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. అలాగే పేద ప్రజలపై భారము మోపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని వివరించారు.



# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి సరికాదు

- మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, అక్టోబర్ 7 : ( సమయం న్యూస్ )** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళ వారం ఒక ప్రకటనలో ఖండించారు. న్యాయవ్యవస్థపై దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చ తెస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ గౌర వాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలు సరికాదన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తిపై దాడి యత్నం ఆందోళనకరమని నామ అన్నారు. ప్రజల న్యాయహక్కులను కాపాడే న్యాయ మూర్తులపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య గౌరవాన్ని దెబ్బతీసిన చర్యగా అభివర్ణించారు. దాడి యత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమూర్తుల భద్రతను మరింత పటిష్టపరిచి, భవిష్యత్తులో ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టడంలో ప్రభుత్వం, న్యాయవర్గాలు, ప్రజాసంఘాలు సమన్వయంతో ముందుకు రావాలని నామ పిలుపు నిచ్చారు.

# మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం అందజేత



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 7 :** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన జూపల్లి సాయిలు (70) కుటుంబ సభ్యులను మంగళవారం నాడు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో జగదేవ్ పూర్ మండల మండల రజక సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ ఉమ్మడి జగదేవ్ పూర్ మండల రజక సంఘం ఏర్పాటులో జూపల్లి సాయిలు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. మండలంలో రజకుల సమస్యల పరిష్కారం కోసం అమూల్యమైన సలహాలు అందించారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం కోశాధికారి మెతుకు నరసింహులు, రాచమల్ల నరసింహులు, జూపల్లి రాజశేఖర్, చిన్న కిష్టాపూర్ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పోషణ వనితల ద్వారా చిరుధాన్యాల రుచులు పరిచయం

- చిరుధాన్యాలలో పోషకాలు







**దౌల్తాబాద్ మండలం, అక్టోబర్,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో వాసన్ సంస్థ సహకారంతో పోషణ వనిత కార్యక్రమం జరిగింది. ఇందులో పోషణ వనితలు సరోజ, కృష్ణవేణి చిరుధాన్యాలతో వంటలు తయారు చేసి గ్రామంలోని మహిళలకు రుచి చూపించారు. అలాగే చిరుధాన్యాల పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు.ఈ సందర్భంలో వాసన్ సంస్థ ప్రోగ్రాం అసోసియేట్ ఎస్. గోపాల్ మాట్లాడుతూ, “చిరుధాన్యాలలో పీచు పదార్థాలు అధికంగా ఉంటాయి. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల మధుమేహం రాకుండా సహాయపడతాయి. అలాగే ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనీసం వారంలో మూడురోజులు చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది” అని సూచించారు.

# ఆశ కార్యకర్తలతో సమావేశం

- సీజనల్ వ్యాధులు (మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా) లాంటి వ్యాధులపై చర్చించిన- డాక్టర్ అమూల్య ప్రియదర్శిని






**దౌల్తాబాద్ మండలం, అక్టోబర్,08(సమయం న్యూస్) :** మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని లో జరిగిన ఆశ కార్యకర్తల సమావేశం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని తెలిపారు. ఇట్టి సమావేశం లో సీజనల్ వ్యాధులు ( మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా) లాంటి వ్యాధులపై చర్చించడం జరిగిందన్నారు. ఇట్టి సమావేశం లో డాక్టర్లు, సౌమ్య, సంతోష్, రామకృష్ణ, స్నేహ సూపర్ వైజర్ రఫీ మరియు లు మాధవి, మంజుల, భీం శంకర్ మరియు ’స్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకాశం ఇస్తే బీజేపీ జడ్పిటిసి బరిలో నీల వసంతలక్ష్మి స్వామి



**రాయపోల్,అక్టోబర్ 7:** ప్రజాసేవే తనకు పరమావధి అని,బిజెపి పార్టీ అవకాశం ఇస్తే రాయపోల్ జడ్పిటిసి స్థానానికి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నానని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల వసంతలక్ష్మి స్వామి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలుగా రాయపోల్ మండలం లో రఘున్న సేవాదళ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని చెప్పారు.ప్రజల మద్దతు, అభిమానమే తనకు ప్రధాన బలమని వారు పేర్కొన్నారు.గత కొన్నేళ్లుగా గ్రామాల్లో తిరిగి ప్రజల కష్టాలను దగ్గరగా గమనించానని,రహదారులు,తాగునీటి సదుపాయాలు,విద్యుత్, వ్యవసాయ సౌకర్యాలు వంటి సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో పనిచేస్తామన్నారు.బిజెపి పార్టీ పెద్దలు నాకు అవకాశం ఇస్తే, ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి పట్ల అంకితభావంతో,పార్టీ సిద్ధాంతాల పట్ల విశ్వాసంతో తాను ప్రజల ముందుకు వస్తానని ఆయన తెలిపారు. పార్టీ నాయకత్వం ఆశీర్వాదం, ప్రజల ఆశీస్సులు కలిస్తే జడ్పిటిసి ఎన్నికల్లో బలమైన పోటీ చూపించగలనని నమ్మకం వ్యక్తం చేశారు.

# బొల్లారం పరిధిలో వ్యక్తి అదృశ్యం



**పటాన్ చేరు(జిన్నారం), అక్టోబర్ 7 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన కాశిరెడ్డి నారాయణ రెడ్డి (55) సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. కొద్దిగా మతిస్థిమితం లేని ఆయన కోసం బంధువులు, పరిచయస్తులు అన్ని చోట్ల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదని పేర్కొన్నారు. అదృశ్యమైన నారాయణ రెడ్డికి ఎడమ చేతికి కట్టు ఉండడం ప్రత్యేక గుర్తుగా తెలిపారు. ఈ విషయమై కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరికైనా ఆయన గురించి సమాచారం తెలిసినట్లయితే క్రింది నంబర్లకు సంప్రదించవలసిందిగా కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.99899 21149 (చిచ్చా), 95735 88106 (రవీందర్ రెడ్డి),84659 76918 (శివ రెడ్డి)

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 8



# ఆటో డ్రైవర్ కుటుంబానికి యూనియన్ ఆర్థిక సహాయం



**పటాన్ చేరు(జిన్నారం), అక్టోబర్ 7 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలోని చర్చి బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మొత్తం ముప్పై వేల రూపాయలను సేకరించి యూనియన్ అధ్యక్షుడు, రాష్ట్ర కార్మిక నాయకుడు వి. వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి భార్య సత్యభామకు అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో సహచరుల పట్ల మనవంతు సహాయం చేయడం ప్రతి కార్మికుడి ధర్మమని పేర్కొన్నారు. యూనియన్ సభ్యులు ఏకమై బాధిత కుటుంబానికి అండగా నిలిచిన తీరు ప్రశంసనీయమని అన్నారు. సహాయం అందించిన యూనియన్ సభ్యులు, నాయకులకు సత్యభామ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, జంగిరెడ్డి, రామ్ చంద్ర రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణ, ప్రశాంత్, రాము, మాధవ్, శ్రీను పాల్గొన్నారు.

## గడ్డపోతారం, జిన్నారం మున్సిపల్ కార్యాలయాల్లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**పటాన్ చెరు (జిన్నారం), అక్టోబర్ 7 (సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని గడ్డపోతారం, జిన్నారం మున్సిపల్ కార్యాలయాల పరిధిలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఈ. వెంకటరామయ్య, తిరుపతిలు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్లు మాట్లాడుతూ, వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, నీతి, ధర్మాలకు మార్గదర్శకమని అన్నారు. ఆయన బోధనలు సత్యం, న్యాయం, మానవతా విలువలను ప్రతిబింబిస్తాయని, వాల్మీకి ఆలోచనలు మన జీవితాల్లో స్ఫూర్తినిచ్చే శాశ్వతమైన విలువలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ వాల్మీకి బోధనలను అనుసరించి న్యాయపరంగా, ధర్మపరంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నరసింహారాజు, పంచాయితీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా కార్యాలయ పరిసరాలు పూలతో అలంకరించగా, సిబ్బంది భక్తి శ్రద్ధలతో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ఘటనను ఖండించిన న్యాయవాదులు.

- న్యాయ వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలు
- అత్యంత విచారకరం-బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్



**కోస్గి మున్సిపాలిటీ (మం)అక్టోబర్,07(సమయం న్యూస్) :** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గావాయ్ పై జరిగిన దాడి యత్నం పట్ల కోస్గి బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. మంగళవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని కోస్గి బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలు అత్యంత విచారకరమని అన్నారు. న్యాయవాదులపై అనేక చోట్ల దాడులు జరగడం న్యాయ వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. సాక్షాతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఆగంతకుడు దాడి చేసే విదంగా ప్రవర్తించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు గందె ఓంప్రకాష్, కార్యదర్శి శకనప్ప, రాజలింగం, మురళి,, తాజ్ ఖాన్, రాజు, మల్లేష్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆరైస్ సిటీస్ ఫోరం - 2025 సదస్సుకు మేయర్.

- న్యూ డిల్లీ లో రెండు రోజుల పాటు జరుగనున్న సదస్సు....

**వరంగల్ అక్టోబర్07( సమయం న్యూస్). :** ఆరైస్ సిటీస్ ఫోరం– 2025 సదస్సులో పాల్గొనడానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మంగళవారం నగరం నుండి న్యూ ఢిల్లీకు బయలు దేరి వెళ్లారు. ఈనెల 8,9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం నిర్వహణ లో ఐసిఎల్ఈఐ సౌత్ ఆసియా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ (ఎన్ ఐ యు ఏ)సంయుక్త ఆధ్వర్యం లో పర్యావరణ హితమే ప్రధాన ఎజెండా గా అంతర్జాతీయ స్థాయి లో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం న్యూ డిల్లీ లోని ది లలిత్ ప్రాంతంలో జరుగనుంది. ఇట్టి సదస్సుకు నగరం తరపున మేయర్ ప్రాతినిధ్యం వహించనున్నారు.

"భారత్ నుండి బెలెం వరకు ఆలోచనల అమలు" అనే శీర్షికతో నిర్వహించే ఈ సదస్సులో స్థానిక సంస్థ లలో పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం గ్లోబల్ సౌత్ నుండి పరిష్కారాలను కనుగొనడం సలహాలు స్వీకరించడమే ప్రధాన ఉద్దేశ్యం గా సమావేశం కొనసాగనుంది.

# తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులుగా ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి నియామకం



**వరంగల్ అక్టోబర్ 7. (సమయం న్యూస్)ఖిలా వరంగల్**

–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీన రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులుగా ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి గారిని నియమించడం జరిగింది.. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన వరంగల్ జిల్లాలోని పురావస్తు శాఖకు సంబంధించిన,జిల్లా పురావస్తు ప్రదర్శనశాల మరియు స్వయంభు దేవాలయాన్ని ఈరోజు సందర్శించారు. ప్రదర్శనశాల మరియు స్వయంభు దేవాలయం స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మరియు పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేసి, శిల్ప సంపదను మరియు చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చేయాలని ఆదేశించారు. ఆలయంలో ఉన్న శాసనాల వివరాలను కూడా బోర్డుల రూపంలో ప్రదర్శించి చరిత్రకారులకు, పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

. తధానంతరం ఫోర్ట్ వరంగల్ లో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాల నూతన భవనం యొక్క సముదాయాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ లోని నూతన భవనం ప్రారంభోత్సవానికి కావలసిన నిధులు గురించి వరంగల్ జిల్లా కలెక్టర్ గారి వద్ద సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోని పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు గారు వరంగల్ జిల్లా



మంత్రులను సంప్రదించి వారి సహకారంతో మ్యూజియం ప్రారంభోత్సవం మరియు అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, వరంగల్ జిల్లా పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. బుజ్జి, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ మరియు పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన చారిత్రక నేపథ్యమైన వరంగల్ కోటలోని మ్యూజియం పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ కె అర్జున్ రావు వారు పర్యవేక్షణలో ఈరోజు మ్యూజియంతో పాటు శంభునిగుడిని అభివృద్ధి మరింత అభివృద్ధి చేయాలని వాటి ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగినది వారి వెంట స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు అడిషనల్ డైరెక్టర్ బుజ్జి పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ ఏ ఈ విజయ్ టూరిజం గైడ్ రవి యాదవ్ సౌండ్ అండ్ లైట్ షో ఇన్చార్జ్ అజయ్ పురావస్తు సిబ్బంది టూరిజం సిబ్బంది వారి వెంట ఉన్నారు

# గూడూరు శ్రీగురుపీఠంలో అభిషేక అర్చనలు

- పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**శివ్వంపేట అక్టోబర్ 7 ( సమయం న్యూస్) :** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న గూడూరు శ్రీగురుపీఠంలో మంగళవారం పౌర్ణమి పర్వదినం సందర్భంగాషిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్ర నామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది. ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోనిజి. శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచులు స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కల్లూరి వెంకటేష్, ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్త,స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్, కొంతాన్ పల్లి కే. సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్. కొత్త గొల్ల యాదగిరి భక్తులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వక్రీకరించింది

- ఓటు చోరీపై నిరసనకు పిలుపు
- కొల్కూరి నరసింహారెడ్డి




**పటాన్‌చేరు, అక్టోబర్ 7 (సమయం న్యూస్):** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ స్థాయిలో ఓటు చోరీకి పాల్పడి అధికారంలోకి వచ్చిందని,బీజేపీ మోడి ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వక్రీకరించిందని ఆరోపిస్తూ, దానికి నిరసనగా అక్టోబర్ 12న పటాన్‌చేరు పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ మరియు పటాన్‌చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోల్కూరీ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్‌చేరు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ పిలుపు మేరకు బీజేపీ మోడి ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వక్రీకరించిందని, ఓట్ల చేర్పికలు %-% తీసివేతల ద్వారా ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచిందని విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 17 మంది కేంద్ర మంత్రులు, 70 మంది సిట్టింగ్ ఎంపీలు ఓడిపోయినా బీజేపీ అధికారంలోకి రావడం ఓటు దొంగతనానికి నిదర్శనమని అన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు లేని చోట బీజేపీ అభ్యర్థి గెలవడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తించిందని చెప్పారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీజేపీకి వ్యతిరేకంగా నిరసనలు కొనసాగుతున్నాయని, సామాన్యుని ఓటు హక్కు రక్షణలో భాగంగానే ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, కాంగ్రెస్ నాయకులు యువరాజ్, మోరే సాయిలు, ముదిరాజ్ రాజు, శ్రీనివాస్, అక్షిత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యం

- బిజేపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.



**ఖమ్మం, అక్టోబర్ 7: (సమయం న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ నినాదం ప్రతి గడపలో ప్రతిధ్వనించాలి... ప్రజల మనసుల్లో విశ్వాసాన్ని నింపాలి , ఎన్నిక ఏదైనా విజయమే మన లక్ష్యంగా ముందుకు పోవాలనిబిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు . మంగళవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితమైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్ఠత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు, బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడపగడపలో ఉండాలని చెప్పారు. అనంతరంనూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. నూతనంగా నియమితమైన కార్యవర్గ సభ్యులు పార్టీ పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లా అధ్యక్షుడి మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవ రావు, నలగట్టు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 9



# రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు భారీ ఏర్పాట్లు

- అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు.
- మూడు రోజులపాటు పటాన్ చెరులో క్రీడా సంబరాలు
- క్రీడల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు, అక్టోబర్ 7,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోకి మైత్రి మైదానం కేంద్రంగా ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించనున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి స్పోర్ట్స్ క్లబ్ భవనంలో క్రీడల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్ చెరుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు 200 వందల మంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. క్రీడల సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజులపాటు పటాన్ చెరు కేంద్రంగా జరగబోతున్న స్కూల్ గేమ్స్ క్రీడలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏకలవ్య కాలనీలో ఇండ్ల కూల్చివేతకు యత్నం

- జెసిబి ఎదుట బైఠాయించిన బాధితులు



**ఖమ్మం , అక్టోబర్7 : ( సమయం న్యూస్ ) :** స్తానిక ఏక లవ్య కాలనీలో మంగళవారం మధ్యాహ్నం కోర్టు నుండి వచ్చిన ఆర్డర్ ప్రకారం 166బైసి సర్వే నెంబర్ లో తొండల సత్యనారాయణ అనే వ్యక్తి కోర్టుబెయిలీఫ్ ను వెంట పట్టుకొని , జెసిబి ద్వారా ఇండ్లకుల్చివేతకు యత్నించారు. కాగాబాధితులు ఈ ప్రయత్నాన్ని అడ్డుకొని , ఆందోళన వ్యక్తం చేశారు. జెసిబి ఎదుట పడుకొని నిరసన ప్రకటించారు. బాధితుల కథనం మేరకు పాకబండ రెవెన్యూ పరిధిలో గల 167/ ఏ , 166 / సి సర్వే నెంబర్లలో కొన్ని ఇల్లు ఉన్నాయి.166/ సి సర్వేలో బాధితులు గత 20 ఏళ్లుగా నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా కోర్టు ఆర్డర్ ప్రకారం తొండల సత్యనారాయణ167/ ఏసర్వే నెంబర్ లోఇళ్లను కూల్చి వేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా 166/సి లో తమ ఇళ్లను కూల్చి వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనిపైండల సత్యనారాయణ ను వివరణ అడగగా ప్రస్తుతం కోర్టు వారు తాము చూపిన హద్దుల ప్రకారం ఇళ్ల కూల్చివేతకుబెయిలీఫ్ తమతో వచ్చారని , సర్వే నెంబర్లు వేరు వేరుగా గాఉన్నాయి కదా అని ప్రశ్నించగా సర్వే నెంబర్లు అనే అంశాన్ని రెవెన్యూ వాళ్ళు చూసుకుంటారని , దీనికి దానికి ఏ మాత్రం సంబంధం లేదని తొండల సత్యనారాయణ వివరణ ఇచ్చారు. ఖమ్మం నగరం లోని అల్లిపురంబి కొత్తగూడెం రోడ్డులో గల పరిముక్కల కాలనీ లోని ఏకలవ్య నగర్ మంగళవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ సంఘటన చోటు చేసుకుంది.

# మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రికార్డు స్థాయిలో పెద్దపెల్లి ఎం సి హెచ్ లో ప్రసవాలు
- ప్రభుత్వ ఆసుపత్రులలో గణనియంగా మెరుగైన వైద్య సేవలు
- పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్






**పెద్దపల్లి, అక్టోబర్ -07( సమయం న్యూస్). :** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎం.సి. హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ని మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ మరియు ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటెస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, % సిబ్బంది లేబర్ రూమ్ సిబ్బంది ని సన్మానం చేయడము జరిగింది. జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగినాయి. ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగింది. గతం సరాసరి ఒపీ నెలకీ 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730 కి చేరుకుంది. దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు మరియు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయి. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారు. గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 12 మేజర్ 11 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 31 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో మరియు డెంటల్ సర్జరీ లు నిర్వహించేవాళ్ళు కాదు. గత నెల 15 ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించా రు. గతంలో రక్త పరీక్షలు నెలకు 15595 సరాసరి చేసేవారు కాగా ఈ నెల 31014 రక్త పరీక్షలు నిర్వహిం చారు. గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 897 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు జరిగేవి కావు. గత నెల 123 టిఫ్ఫా స్కానింగ్ లు నిర్వహించారు. గతంలో 2 డి ఎకో సేవలు ఉండేవి కావు, ఇప్పుడు గత నెలలో 164 2డి ఎకో లు చేయడం జరిగింది. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 126 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇట్టి ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రంగంపల్లి లోని వీ హబ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రామగుండం, అక్టోబర్ -07( సమయం న్యూస్). :** అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీ-హబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం

- దృశ్య మాధ్యమం ద్వారా సమావేశ నిర్వహణ.
- బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన మేయర్ కమిషనర్.



**వరంగల్ అక్టోబర్ 07( సమయం న్యూస్).:** గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్)చైర్మన్ డా.టి.కే శ్రీదేవి అధ్యక్షతన 29 వ స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం మంగళ వారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ ల నుండి పాల్గొన్నారు.ఈ సందర్భం గా జీ డబ్ల్యు ఎస్ సి సి ఎల్ చైర్మన్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులకు సంబంధించి బోర్డులో అప్రూవల్ తీసుకున్న ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు అనుమతులు పొందడం జరిగిందని పూర్తి ఐన ప్రాజెక్ట్ లు బిల్లుల మంజూరు కోసం అక్టోబర్ వరకు గడువు పొడిగించడం జరిగిందని, కొనసాగుతున్న ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ లోగా పూర్తి చేయాలని ఈ సందర్భం గా చైర్మెన్ సూచించారు. ఈ కార్యక్రమం లో వర్చువల్ గా స్మార్ట్ సిటీ బోర్డు సభ్యులు ఈ ఎన్ సి భాస్కర్ రెడ్డి ,టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సి డి ఏం. ఏ డైరెక్టర్ ఫణి కుమార్ పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుంది

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట అక్టోబర్ 07( సమయం న్యూస్). :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని కలెక్టర్ అన్నారు. ఆయా పబ్లిక్ అథారిటీలు వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పౌరులు కోరితే ఇవ్వాలని ,ఏ పద్ధతిలో సమాచారం కోరితే ఆ పద్ధతిలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, ఎట్టి పరిస్థితులలో తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,డిఆర్డిఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డి.ఎఫ్.ఓ. సతీష్, జిల్లా,మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జారీ చేసిన వారు జిల్లా పౌర సంబంధాల అధికారి ,సూర్యాపేట

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 10





కొనురంభీమ్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# మహిళా ఆటో డ్రైవర్లు ఆదర్శంగా నిలవాలి

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీం నగర్ అక్టోబర్07( సమయం న్యూస్). :** మహిళా ఆటో డ్రైవర్లు ఆర్థిక సాధికారత సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

దుర్గాబాయి దేశ్మఖ్ మహిళా, శిశు వికాస కేంద్రంలో ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్న మహిళలతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విభిన్న రంగాలలో రాణించాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక సాధికారత సాధించాలన్న ఉద్దేశంతో ఆటో డ్రైవింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చామని అన్నారు. అంతేకాకుండా వారికి ఉచితంగా ఆటోలు అందజేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళా ఆటో డ్రైవర్లు ఉపాధి పొందాలని పేర్కొన్నారు. ఆటోలను కుటుంబ సభ్యులకు, ఇతరులు ఎవరికీ ఇవ్వరాదని అన్నారు. ఆటోలు కేటాయించిన మహిళలే నడుపుతూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ సమావేశంలో మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతి ఘన నివాళులు. కే టి ఆర్

● తెలంగాణ పోరాట ఉద్యమ స్ఫూర్తి.కొమరం భీమ్.



**హైదరాబాద్ అక్టోబర్07( సమయం న్యూస్) :** జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీ అస్తిత్వం కోసం, ప్రజల హక్కుల కోసం పాటుపడ్డ యోధుడు కుమ్రం (కొమురం) భీం.వారిచ్చిన పోరాట స్ఫూర్తే తెలంగాణ ఉద్యమంలో కూడా ఇమిడి ఉంది.బీఆర్ఎస్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీం పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నాం.విప్లవ వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు.

# నవీన్ యాదవ్ ఓటు హక్కు రద్దు చేయాలి

●వై.సతీష్ రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్

**హైదరాబాద్ అక్టోబర్07( సమయం న్యూస్). :** చెప్పేవి నీతి సూక్తులు.. చేసేటివి ఛండాలపు పనులు అన్నట్టుగా ఉంది కాంగ్రెస్ పార్టీ పనితీరు. ఓ వైపు రాహుల్ గాంధీ.. ఓట్ చోరీ అంటూ దేశమంతా తిరుగుతున్నారు. ఎలక్షన్ కమిషన్ ఒక పార్టీ తొత్తుగా మారిందని మాట్లాడుతున్నారు. కానీ తెలంగాణలో మాత్రం.. కాంగ్రెస్ పార్టీ నాయకులే ఎన్నికల నిబంధనలను దర్జాగా ఉల్లంఘిస్తున్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు, టికెట్ రేసులో ఉన్న నవీన్ యాదవ్.. ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత.. ఓటరు కార్డులు పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వనీతికి..ఎలక్షన్ కమిషన్ ఇవ్వాల్సిన ఓటరుకార్డులను అధికార పార్టీ పంపిణీ చేస్తోందంటే..తెలంగాణలో అనుముల రాజ్యాంగం ఏ స్థాయిలో అమలు చేస్తున్నారో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల కోడ్ మాత్రమే కాదు.. రాజ్యాంగాన్ని కూడాకాంగ్రెస్ పార్టీ ఉల్లంఘిస్తోంది. ఓ వైపు రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పుస్తకం పట్టుకుని నీతులు చెబుతారు. .తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ నాయకులు.. ఆ రాజ్యాం గాన్ని పాటించరు. వాళ్లకంటూకొత్తగా అనుముల రాజ్యాంగాన్ని రాసుకుని నడిపిస్తుంటారు. ఎలక్షన్ కమిషన్ నిజంగానే నిష్పక్షపాతంగా పనిచేస్తున్నట్టయితే.. నవీన్ యాదవ్ ఓటు హక్కు రద్దు చేయాలి. ఓటరు జాబితా నుండి ఆయనను తొలగించాలి. ఎన్నికల నిబంధ నలు ఉల్లంఘించినందుకు ఈ ఎన్నికల్లో పోటీకి అతడిని అనర్హుడిగా ప్రకటించాలి. లేక పోతే ముందు ముందు నిబంధనలకు విరుద్ధంగా ఇంకెన్ని పనులు చూస్తారో ఊహించలేము.

# మొక్కజొన్న కాడల నుంచి బెల్లం తయారీ మకాడలతో బెల్లం తయారీ

- రైతు వినూత్న ప్రయోగం
- దేశంలోనే తొలిసారిగా ఓ రైతు

**భాగల్ కోట్ అక్టోబర్07( సమయం న్యూస్,). :** మొక్కజొన్న కాడలతో బెల్లం తయారు చేస్తున్నారు. అధిక తీపి కలిగి ఉండే స్వీట్ కార్న్ కాడల్లోని రసంతో.. బాగల్‌కోట్ జిల్లా సంగనట్టి గ్రామవాసి మహాలింగప్ప.. బెల్లం తయారు చేస్తున్నారు. చెరకు నుంచి వచ్చిన దానికన్నా బెల్లం మంచిదిఈ మొక్కజొన్న బెల్లం నాణ్యంగా ఉంటోందని ఆయన చెబుతున్నారు. చెరకు పంట సాగుకు 12 నెలలు పడితే.. కార్న్ నాలుగు టూ నెలల్లోనే చేతికొస్తుందని చెబుతున్నారు. అంటే ఏడాదిలో రెండు పంటలు సాగు చేయవచ్చని వివరించారు. నీటిశాతం తక్కువగా ఉండటం వల్ల టన్ను మొక్కజొన్న కాడల నుంచి.. 60-70 కిలోల సాధారణంగా జొన్న కాడలను పశువుల మేతకోసం అమ్ముతారు. కానీ రైతులకు దీనివల్ల ఎక్కువ లాభం ఉండేది కాదు. అయితే ఇటీవల అభివృద్ధి చేసిన జొన్న కాడలు అధిక తీపి శాతం కలిగి ఉంటాయి. ఆ విషయాన్ని గమనించిన బాగల్‌కోట్ జిల్లాలోని సంగనట్టి గ్రామానికి చెందిన మహాలింగప్ప అనే రైతు విన్నూత ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. చెరకు నుంచి బెల్లం తయారీ పద్ధతి గురించి తెలుసుకున్నారు. అదే పద్ధతిలో జొన్న కాడల్లో ఉండే రసంతో బెల్లం తయారు చేసేందుకు ప్రయత్నించారు. చివరిగా విజయం సాధించారు. జొన్న కాడలతో తయారు చేసిన బెల్లాన్ని ప్రయోగశాలలో పరీక్షించారు. అది చెరకు



బెల్లం కంటే నాణ్యత మెరుగ్గా ఉందని నిర్ధారించారు. దీంతో అక్టోబర్ 8న, మహాలింగప్ప ఈ ప్రక్రియను ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ముందు ప్రదర్శించనున్నారు.రైతులకు ప్రయోజనకరమైన కొత్త పద్ధతి

దేశంలోనే తొలిసారిగా జొన్న కాడలతో బెల్లం తయారు చేస్తున్నామని మహాలింగప్ప ఈటీవీ భారత్‌కు తెలిపారు. '

సాధారణంగా బెల్లం చెరకు నుంచి తయారు చేస్తాం. కానీ దేశంలో తొలిసారిగా జొన్న కాడలతో బెల్లం తయారు చేస్తున్నాం. చెరకు పంటకు 12 నెలలు పడుతుంది. కానీ జొన్నలు 4 నెలల్లోనే పండుతుంది. ఏడాదిలో రెండు పంటలు పండించవచ్చు. ఇది రైతులకు చాలా లాభదాయకం.

ఒక్క ఎకరా నుంచి 10 టన్నుల జొన్న కాడలు వస్తాయి. వాటిని ఉపయోగించి మంచి బెల్లం తయారు చేయవచ్చు. ఇది ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలను కలిగి ఉంటుంది. ఒక టన్ను చెరకు నుంచి 100-110 కిలోల బెల్లం వస్తుంది. కానీ జొన్న కాడల్లో నీటి శాతం తక్కువగా ఉండటం వల్ల 60-70 కిలోల బెల్లం మాత్రమే వస్తుంది' అని మహాలింగప్ప చెప్పారు.మధుమేహంతో బాధపడే వారికి మంచిదిశాస్త్రీయంగా, ఇది మ ధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఉపయోగపడుతుందని మహాలింగప్ప తెలిపారు. 'ఇందులో చక్కెర శాతం కొంత తక్కువగా ఉం టుంది. పొటాషియం, మొలిబ్డినం, కార్బోహైడ్రేట్లు, సుక్రో జ్, చక్కెర మోతాదు సాధారణంగా ఉపయోగించే బెల్లం కంటే తక్కువగా ఉంటుంది. ఈ అంశంపై ఇప్పటికే ల్యాబ్ పరీక్ష జరిగింది. ఈ నెల 8న బెల్లాన్ని తయారు చేసి పంపిణీ చేస్తాం అని మహాలింగప్ప తెలిపారు. అన్ని జొన్న కాడల నుంచి బెల్లం తయారు చేయొచ్చు. కానీ తీపి జొన్న మాత్రమే బెల్లం తయారికి అనుకూలం. విత్తనాలు నాటిన 120 రోజులకే కాడలు సిద్ధమవుతాయి. అయితే బెల్లం తయారీ కోసం రసం తీసేందుకు 2-3 గంటల్లోనే కాడలను ప్రాసెస్ చేయాలి. ఆలస్యం అయితే రసం తగ్గిపోతుంది. బెల్లం ఉత్పత్తి కూడా తగ్గుతుంది' అని మహాలింగప్ప తెలిపారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

● కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**కొత్తగూడెం అక్టోబర్07( సమయం న్యూస్). :** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీ గారికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన



కల్పించాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలి .

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 07( సమయం న్యూస్). :** మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో అధికారుల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వొద్దని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల పై సమగ్రమైన అవగాహన కలిగివుండాలని సూచించారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, చిన్న పొరపాటుకు తవులేకుండా పకడ్బందీగా నిర్వహించుటకై అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల విధులు నిర్వహణపై హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏదేని సందేహాలు ఉంటే శిక్షణా కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ,ప్రిసైడింగ్ అధికారుల విధుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఓ పార్థసారథి, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, ఇతర ఎన్నికల శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యక్రమంగా కుమ్రం భీమ్ వర్ధంతి



**హైదరాబాద్ అక్టోబర్07( సమయం న్యూస్). :** జనవరి 10, 2025 న తనతో సమావేశమైన ఆదివాసీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి గౌ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు కుమ్రం భీమ్ వర్ధంతిని రాష్ట్ర కార్యక్రమంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 286 ను సెప్టెంబర్ 27, 2025 న విడుదల చేసింది. అందుకు అనుగుణంగా ఈ రోజు కుమ్రం భీమ్ అమరస్థలిజోడేఘాట్తో పాటు అన్ని జిల్లాల కలెక్టరేట్లు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుమ్రం భీమ్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సముదాయంలో ఉన్న గిరిజన మ్యూజియంలో జరిగిన కుమ్రం భీమ్ వర్ధంతి కార్యక్రమంలో సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధానకార్యదర్శి శ్రీ సబ్యసాచి ఘోష్ ముఖ్య అతిథిగా పాల్గొని కుమ్రం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కుమ్రం భీమ్ ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను నిర్భయంగా ఎదుర్కొని ఆదివాసే అటవీ భూ హక్కుల కోసం పోరాడిన ధీరుడని, అతని త్యాగంవృథా పోకుండా ప్రభుత్వాలు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాయని, ఇక మీదట కూడా కుమ్రం భీమ్ స్ఫూర్తి కొనసాగుతుందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా తెలుగు రాష్ట్రాల అణగారిన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేసిన ఎస్.ఆర్. శంకరన్ వర్ధంతిని కూడా జరుపుకోవడమైంది.కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డితో పాటు గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ,ట్రైకార్, జీసీసీ, ఇంజనీరింగ్, విద్య, ప్లానింగ్ తదితర విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొని కుమ్రం భీమ్ కు, ఎస్.

08-10-25 Samayam_Layout 1 10/8/2025 3:22 AM Page 11



# కెప్టెన్‌గా మిచెల్ మార్ష్

## వన్డే, టీ20 సిరీస్‌కు ఆస్ట్రేలియా జట్లు ప్రకటన




ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య త్వరలో వన్డే, టీ20 సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ 19న ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనున్నాయి. ఇప్పటికే భారత జట్టును ప్రకటించింది. వన్డే కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ కు బీసీసీఐ బాధ్యతలు అప్పగించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా వైట్ బాల్ సిరీస్‌ల కోసం తమ ఆటగాళ్లను ప్రకటించింది. 2 ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్‌ను నియమించారు. క్రికెట్ ఆస్ట్రేలియా త్వరలో జరగనున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్ కోసం తన జట్లను అక్టోబర్ 7న ప్రకటించింది. వన్డేల కోసం 15 మంది సభ్యుల జట్టును ఎంపిక చేయగా, తొలి రెండు టీ20లలో 14 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆసీస్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ విశ్రాంతి తీసుకున్నాడు, దాంతో మిచెల్ మార్ష్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకోనున్నాడు. ఆస్ట్రేలియా వన్డే వరల్డ్ కప్, భవిష్యత్ టోర్నమెంట్‌లకు జట్టును తయారుచేస్తుంది. దాంతో యువ ఆటగాళ్లు మాట్ రెన్షా, మిచెల్ ఓవెన్ వన్డేలలో అరంగేట్రం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎడమచేతి వాటం బ్యాటర్ మాట్ రెన్షా ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఆడుతూ నిలకడగా రాణించాడు. దాంతో చివరికి ఆస్ట్రేలియా జాతీయ జట్టుకు న్డేలో అరంగేట్రం చేయవచ్చు. జూలైలో శ్రీలంక ఏతో జరిగిన మ్యాచ్‌లలో ఇటీవలి స్కోర్లు 80, 106, 62 అతడికి జాతీయ జట్టు నుంచి పిలుపు వచ్చేలా చేశాయి. స్టీవ్ స్మిత్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్ వంటి సీనియర్ ఆటగాళ్లు ఈ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో 2027 న్డే ప్రపంచ కప్‌నకు ముందు ఆస్ట్రేలియా దీర్ఘకాలిక ప్లాన్ పై ఫోకస్ చేసింది. దాంతో రెన్షా మిడిల్ ఆర్డర్‌లో ఉండటం చాలా కీలకంమని ఆసీస్ మేనేజ్‌మెంట్ భావించింది. టీమిండియాతో తలపడే ఆస్ట్రేలియా జట్టుకు మిఛెల్ మార్ష్ కేప్టెన్ గా వ్యవహరించనున్నాడు. గాయాల కారణంగా గ్లెన్ మాక్స్‌వెల్, ప్యాట్ కమిన్స్ చోటు దక్కించుకోలేకపోయారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఇప్పుడిప్పుడే కోలుకుంటోన్నాడు. అతనికి మరింత విశ్రాంతి ఇవ్వాల్సి ఉందని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. అతన్ని జట్టులోకి తీసుకోలేదు. కమ్మిన్స్ స్థానంలో మిచెల్ మార్ష్ కు కేప్టెన్సీ పగ్గాలు అప్పగించింది.

గ్లెన్ మాక్స్‌వెల్ కూడా గాయం నుంచి కోలుకోలేదు. రిస్ట్ ఫ్రాక్చర్ కు అతను ట్రీట్మెంట్ తీసుకుంటోన్నాడు. దీంతో భారత్ తో జరగబోయే వన్డే, టీ20 జట్ల నుండి అతన్ని తప్పించారు. బిగ్ బాష్ లీగ్ నాటికి మ్యాక్స్ వెల్ కోలుకునే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై వేటు పడింది. పేలవ ఫామ్ కారణంగా జట్టులో చోటు కోల్పోయాడు.

**ఇండియాతో వన్డే, టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్లు**

ఆస్ట్రేలియా వన్డే జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానోలీ, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), బెన్ డ్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ రెన్షా, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

టీ20లు (మొదటి 2 మ్యాచ్‌లు): మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్, టిమ్ డేవిడ్, బెన్ డ్వార్షుయిస్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నేమన్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, ఆడమ్ జంపా.

**ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టు**

భారత వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్.

**భారత టీ20 జట్టు:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శివం దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు సామ్సన్ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, రింకు సింగ్,హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# చాపెల్ చేసిన తప్పు గంభీర్ కూడా చేస్తున్నాడా?




గౌతమ్ గంభీర్, హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు.. వరుస పరాజయాలు ఎదుర్కొంది. స్వదేశంలో న్యూజిలాండ్ చేతుల్లో టెస్టు సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా, ఆస్ట్రేలియా టూర్‌లో టెస్టు సిరీస్ కోల్పోయింది. అయితే 2025 ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంతో గంభీర్ ఊరట దక్కింది. ఈ సక్సెస్ తర్వాత భారత జట్టులో చాలా మార్పులు వచ్చాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వంటి సీనియర్లు, టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు. తప్పుకున్నారని అనేకంటే, తప్పించారని అనడమే సమంజసమేమో! తాజాగా ఆస్ట్రేలియా టూర్‌కి ముందు రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించింది భారత జట్టు. శుభ్‌మన్ గిల్‌కి వన్డే, టెస్టు కెప్టెన్సీలను అప్పగించింది. ఇది భారత క్రికెట్ ఫ్యాన్స్‌కి 20 ఏళ్ల క్రితం జరిగిన సంఘటనను గుర్తుకు తెస్తోంది. 2007లో భారత జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న గ్రెగ్ ఛాపెల్, సౌరవ్ గంగూలీని కెప్టెన్సీ నుంచి తప్పించి, రాహుల్ ద్రావిడ్‌కి కెప్టెన్సీ అప్పగించాడు.

ఈ మార్పు, టీమిండియాపై తీవ్రంగా ప్రభావం చూపించింది. ఆరంభంలో వరుస విజయాలు అందుకున్న రాహుల్ అండ్ టీమ్, 2007 వన్డే వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ చేతుల్లో చిత్తుగా ఓడి, గ్రూప్ స్టేజ్ నుంచే నిష్క్రమించింది. 2003 వన్డే వరల్డ్ కప్‌లో గంగూలీ కెప్టెన్సీలో ఫైనల్ చేరిన భారత జట్టు నుంచి ఇలాంటి పర్ఫామెన్స్ ఎవ్వరూ ఊహించలేదు. 2003 నుంచి 20 ఏళ్ల తర్వాత 2023లో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరింది భారత జట్టు. ఈసారి కూడా ఆస్ట్రేలియా చేతుల్లోనే ఫైనల్ ఓడింది. మళ్లీ 2027లో కొత్త కెప్టెన్ కెప్టెన్సీల ఆడనుంది. ఇవన్నీ చూస్తుంటే 2007 వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టుకి ఎదురైన పరాభవం, 2027 రిపీట్ అవుతుందేమోనని భారత క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు .

## గంభీర్‌ను నిలదీస్తారనే సీనియర్లను తప్పించాడు

**టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ**



టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించడం తీవ్ర చర్చనీయాంశమైంది. వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని భారత సెలెక్షన్ కమిటీ వివరణ ఇచ్చినా.. అభిమానులు సంతృప్తి చెందడం లేదు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతోనే కెప్టెన్సీ మార్పు జరిగిందని మాజీ క్రికెటర్లు, అభిమానులు అభిప్రాయపడుతున్నారు.తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. జట్టులో గంభీర్ నిర్ణయాలను ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే రోహిత్ శర్మ, అశ్విన్, విరాట్ కోహ్లీలను జట్టు నుంచి తప్పించాడని తెలిపాడు.'సీనియర్ ఆటగాళ్లు అశ్విన్, రోహిత్, విరాట్ కోహ్లీ జట్టులో ఉంటే హెడ్ కోచ్‌గా గంభీర్ నిర్ణయాలు నచ్చకపోతే నిలదీస్తారు. ఎందుకంటే ఈ ముగ్గురు చాలా కాలం క్రికెట్ ఆడారు. హెడ్ కోచ్, సపోర్ట్ స్టాఫ్ కంటే ఎక్కువ జట్టులో సెట్ అయ్యారు. గంభీర్ విషయంలో ఏదైనా పాయింట్ నచ్చకపోతే నిర్మోహమాటంగా అడుగుతారు. అందుకే ఈ ముగ్గురు జట్టులో లేకుండా గంభీర్ చూసుకున్నాడు.గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి చాల వివాదాలు తలెత్తుతాయని భావించాను. ప్రస్తుతం జరుగుతున్న చాలా విషయాలు భారత క్రికెట్‌కు మంచివి కావు. ఆయన హెడ్ కోచ్‌గా వచ్చిన తర్వాతే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.రోహిత్, విరాట్‌లు అదే పని చేశారు. ఏ మాత్రం ఊహించని ఆటగాళ్లు జట్టులోకి రావడం, తుది జట్టులో ఆడించడం వంటి విషయాలు కూడా జరిగాయి. ఇవన్నీ గంభీర్ స్థిరంగా లేడనే విషయాన్ని సూచిస్తున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత క్రికెట్‌కు ఎంతో చేశారు. కఠిన పరిస్థితుల్లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టును నిలబెట్టారు. భారత జట్టును కొత్త శిఖరాలకు చేర్చారు. జట్టు కోసం తమ సర్వస్వం ధారపోసారు. అలాంటి ఆటగాళ్లు తమ ప్రతిష్టకు భంగం కలుగుతోందని భావించే గౌరవంగా జట్టు నుంచి తప్పుకున్నారు. నాకు తెలిసి వారికి ఇంకొంత కాలం క్రికెట్ ఆడాలని ఉంది. వైట్‌బాల్ క్రికెట్‌లో ఈ ఇద్దరు గొప్పగా రాణించారు. వారి గణంకాలు చూస్తేనే ఈ విషయం అర్థమవుతుంది. అయితే వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల నుంచి గౌతమ్ గంభీర్ ఈ ఇద్దర్నీ తప్పిస్తాడని అనుకుంటున్నా. ఒకవేళ ఇలా చేస్తే మాత్రం అత్యంత చెత్త నిర్ణయంగా ఇది మిగిలిపోతుంది.'అని మనోజ్ తివారి చెప్పుకొచ్చాడు.



# రోహిత్ శర్మకు అన్యాయమే..!?

## మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బీసీసీఐ, ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఒక వివాదాస్పదమైన నిర్ణయం తీసుకుంది. రోహిత్ శర్మ నుంచి వన్డే కెప్టెన్సీని తప్పించి, యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్?కు కొత్త వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియాతో జరగబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో రోహిత్ శర్, విరాట్ కోహ్లీ ఆడనున్నారు.. అయితే వారు ఈ సిరీస్‌లో గిల్ కెప్టెన్సీలో ఆడాల్సి ఉంటుంది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు మాజీ క్రికెటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.భారత క్రికెట్ దిగ్గజం మహ్మద్ కైఫ్ ఈ విషయంపై బీసీసీఐ నిర్ణయాన్ని తప్పుబట్టారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే జట్టు కెప్టెన్సీని బలవంతంగా ఇచ్చారని, ఈ బాధ్యతను స్వీకరించమని అతనిపై ఒత్తిడి తీసుకొచ్చారని కైఫ్ అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ వయస్సులో గిల్‌కు ఈ భారీ బాధ్యత అప్పగించడం వల్ల, అతని వ్యక్తిగత ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని కైఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుభ్‌మన్ గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంపై టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు. రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదని అగార్కర్ అన్నారు. పైగా, టీమిండియా వచ్చే రెండేళ్లలో తక్కువ వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడనుంది. ఈ నేపథ్యంలో వరల్డ్ కప్ సమయానికి ముందు జట్టుకు తగినన్ని మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉండదు. అందుకే, శుభ్‌మన్ గిల్ ఈ లోపు కెప్టెన్సీ నిర్ణయాలు తీసుకునేందుకు పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే అతనికి సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు అగార్కర్ తెలిపారు.రోహిత్ శర్మ నాయకత్వంలోనే భారత జట్టు 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్‌కు చేరుకుంది. దురదృష్టవశాత్తు ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయినప్పటికీ, రోహిత్ కెప్టెన్సీలో టీమిండియా 2024 టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ఆ వెంటనే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్‌ను కూడా కైవసం చేసుకుంది. ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, తదుపరి ప్రపంచ కప్ టోర్నీకి ముందే రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించడం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# రిషభ్ పంత్ రీఎంట్రీ!

టీమ్?ఇండియా బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ అభిమానులకు గుడ్ న్యూస్. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి, కొంతకాలం జట్టుకు దూరమైన పంత్ రీఎంట్రీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. గాయం నుంచి పూర్తిగా కోలుకున్న రిషభ్, త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో తన సొంత జట్టు దిల్లీ తరఫున బరిలోకి దిగనున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే జట్టులోకి రావడమే కాకుండా రంజీ ట్రోఫీలో పంత్ దిల్లీ కెప్టెన్‌గానూ వ్యవహరిస్తాడని తెలుస్తోంది. నవంబర్ లో దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్?లో పంత్ టీమ్ ఇండియాలోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన అండర్సన్ - తెందూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆ గాయంతోనే ఓ మ్యాచ్‌లో క్రీజ్‌లోకి వచ్చి హాఫ్ సెంచరీ బాదాడు. మెడికల్ స్కానింగ్‌లో పంత్ పాదం వద్ద ఎముక విరిగినట్లు తేలడంతో కనీసం ఆరు వారాలు విశ్రాంతి అవసరమని వైద్య బృందం తెలిపింది. దీంతో అతడు ఆసియా కప్‌లో ఆడలేదు. అలాగే ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లోనూ పాల్గొనలేదు. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉన్న పంత్ పూర్తిగా కోలుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రిహాబిలేషన్?లో ఉన్న పంత్, ఈ వారం చివర్లో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో ఫిట్‌నెస్ టెస్టు హాజరుకానున్నాడు. అయితే ఇప్పటికే ఫిట్?గా ఉన్న పంత్, మొబిలిటీ వ్యాయామాలు, వెయిట్ ట్రైనింగ్ కసరత్తుల ద్వారా తన పాదాన్ని బలోపేతం చేసుకునే పనిలో ఉన్నాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్?ను కూడా చేస్తున్నాడు. బీసీసీఐ నుంచి మెడికల్ క్లియరెన్స్ వస్తే పంత్ త్వరలో జరగబోయే రంజీ ట్రోఫీలో దిల్లీ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్?తో అక్టోబర్ 15 నుంచి జరిగే మ్యాచ్?లో బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే పంత్ ఈ మ్యాచ్?కు అందుబాటులో ఉండడం కాస్త కష్టమేనని దిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (డీడీసీఏ) అంచనా వేస్తోంది. పంత్ ఫిట్ నెస్ సాధించి దిల్లీ తరఫున బరిలోకి దిగితే ఆ జట్టుకు అతడే కెప్టెన్?గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) కి నేతృత్వంలో వహిస్తున్న ఆయుశ్ బదోని దిల్లీ రంజీ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నాడు.టెస్టుల్లో భారత వైస్-కెప్టెన్ అయిన పంత్, గత ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టాడు. ఆ సిరీస్ ఏడు ఇన్నింగ్స్?లో 68.42 సగటుతో 479 రన్స్ బాదాడు. అందులో రెండు సెంచరీలు, మూడు హాఫ్ శతకాలు కూడా సాధించాడు. అయితే మాంచెస్టర్ టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన యార్కర్ కుడి పాదాన్ని తాకడంతో పంత్ విలవిల్లాడాడు. అయినప్పటికీ, ధైర్యంగా తిరిగి బ్యాటింగ్‌కి వచ్చి జట్టుకు విలువైన రన్స్ చేశాడు. పంత్ మళ్లీ జట్టులోకి రీఎంట్రీ ఇస్తే, భారత టెస్ట్ జట్టుకు అతని అనుభవం, దూకుడు చాలా ఉపయోగపడతాయి. అయితే బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్ నుంచి ఇంకా ఫిట్?నెస్ సర్టిఫికేట్ అందకపోవడంతో అక్టోబర్ 19నుంచి ఆసీస్ తో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కు పంత్ దూరంగా ఉన్నాడు. కాగా, విండీస్?తో తాజాగా జరుగుతున్న టెస్టు సిరీస్ కు పంత్ దూరమవ్వడంతో అతడి స్థానంలో ఫస్ట్ ఛాయిస్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ ను జట్టులోకి తీసుకున్నారు. ఈ ప్లేయర్ లో అహ్మదాబాద్ లో జరిగిన టెస్టుల్లో సెంచరీ (125) తో అందరినీ ఆకట్టుకున్నాడు. వికెట్ కీపింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో ధ్రువ్ జురెల్ పై అందరూ ప్రశంసలు కురిపించారు. చాలా మంది అతన్ని స్పెషలిస్ట్ బ్యాటర్ గా ఆడించాలని కోరుతున్నారు.



# కింగ్ సెంచరీలో కీర్తి సురేష్!

కింగ్ నాగార్జున 100వ చిత్రం రా. కార్తిక్ దర్శకత్వంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే. యాక్షన్ ప్రధానంగా సాగే చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. నాగార్జున వందవ సినిమా కావడంతో బయట నిర్మాణ సంస్థలు వేటికి అవకాశం ఇవ్వకుండా తానే స్వయంగా నిర్మించాలని నాగార్జున ముందే డిసైడ్ అయ్యారు. అనుకు న్నట్లే ప్రాజెక్ట్ గ్రాండ్ గా ప్రారంభమైంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఫైనల్ కాలేదు. సాధారణంగా లాంచింగ్ రోజునే హీరోయిన్ కూడా ఈవెంట్ లో పాల్గొని దేవుడి పటాల ముందు కొబ్బరి కాయ కొడతారు. కానీ నాయిక ఎంపిక ఫైనల్ కాకపోవడంతో కార్యక్రమంలో గ్లామర్ కనిపించలేదు. మరి హీరోయిన్ ఛాన్స్ ఎవరికి ఇస్తున్నారు? అంటే మలయాళ బ్యూటీ కీర్తి సురేష్ పేరు తెరపైకి వచ్చింది. మేకర్స్ ఆమెతో సంప్రదింపులు జరుపుతున్నారుట. హీరోయిన్ ఎంపిక విషయంలో నాగ్ ఇన్వాల్వ్ అయినట్లు చెబుతున్నారు. ఆయన ఆదేశాలతో పాటు పాత్రకు కూడా పర్ఫెక్ట్ గా సూటువుతుందని కార్తీక్ భావించడంతో కీర్తికి టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. నాగ్ సరసన పర్ఫెక్ట్ జోడీ అవుతుంది. అమ్మడు వయసు ఇప్పటికే 33 సంవత్సరాలు. సీనియర్ హీరోలతో పని చేసిన అనుభవం ఉంది. భోళాశంకర్– లో చిరంజీవికి సోదరి పాత్రలో నటించింది. రవితేజ , నాని, మహేష్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్లకు హీరోయిన్ గా నటించింది. లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు చేసింది. ఈ నేపథ్యంలో నాగ్ సరసన అన్ని రకాలుగా పక్కాగా సూటవుతుంది. నాగార్జునతో తెరను పంచుకోవడం కొత్త కాదు. గతంలో నాగార్జున హీరోగా నటించిన –మన్మధుడు 2– లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. అప్పుడు ఆ ఛాన్స్ కూడా తీసుకుంది నాగార్జునే. ఇప్పుడదే భామను తనకు జోడీగా ఎంపిక వైపు వెళ్లడం విశేషం. కీర్తి ఎంట్రీకి సంబంధించి త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కీర్తి సురేష్ నటిగా బిజీగా ఉంది. పలు తెలుగు, హిందీ ప్రాజెక్ట్ లు చేస్తోంది. తమిళ్‌లో –లరివాల్వర్ రీటా– అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రంలో కూడా నటిస్తోంది. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ చేస్తోంది. ఇందులో ఓ బోల్డ్ పాత్రలో కనిపించనుంది. పెళ్లికి ముందుకంటే పెళ్లైన తర్వాత అవకాశాలు పెరిగాయి అన్న విషయాన్ని ఈ అమ్మడు కూడా ప్రూవ్ చేస్తోంది. నాగ్ తో సక్సెస్ అందుకుంటే గనుక సీనియర్ హీరోలందరికీ పర్ఫెక్ట్ ఛాయిస్ అవుతుంది.





# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.




# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷–గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.







# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతరు తేజశ్విని

టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు. కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహా నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# నేషనల్ క్రష్ మొదటి టార్గెట్ అవుతుందే..?

కొన్నిసార్లు టైం బాగా లేకపోతే ఎలాంటి సంబంధం లేకపోయినా కొందరిని టార్గెట్ చేసినట్టు అవుతుంది. అంతా బాగుంటే ఏమి ఉండదు కానీ ఏదైనా తేడా వస్తేనే ఇలాంటివి జరుగుతుంటాయి. మొన్నటిదాకా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అదరగొడుతూ వచ్చి.. నేషనల్ క్రష్ గా ఆడియన్స్ చేత సూపర్ అనిపించుకున్న రష్మిక ఇప్పుడు తనకు ఏమాత్రం సంబంధం లేని విషయాలకు మొదటి టార్గెట్ అవుతుంది. కొన్నిసార్లు మాట్లాడితే తప్పు అవుతుందనుకున్న టైం లో మరికొన్నిసార్లు సైలెంట్ గా ఉన్నా కూడా మిస్టేక్ అవుతుంది. నేషనల్ క్రష్ విషయంలో ప్రస్తుతం ఇలాంటి చర్చలే జరుగుతున్నాయి. కన్నడ నటి అయిన రష్మిక కిరిక్ పార్టీతో ఓవర్ నైట్ స్టార్ అవ్వగా ఛలోతో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నుంచి ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ గా సూపర్ ఫామ్ కొనసాగిస్తుంది. ఐతే లేటెస్ట్ గా రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఆ సినిమా మీద రష్మిక మందన్న స్పందించకపోవడంపై కన్నడ ఆడియన్స్ హర్ట్ అవుతున్నారు. ప్రతి కన్నడ సినిమాకు రష్మిక స్పందించాల్సిన అవసరం లేదు. కానీ కిరిక్ పార్టీ డైరెక్ట్ చేసింది రిషబ్ శెట్టి కాబట్టి అతని డైరెక్షన్ తో పాటు యాక్టింగ్ చేసి అదరగొట్టిన సినిమాపై రష్మిక రెస్పాండ్ అయితే బాగుంటుందని అంటున్నారు. ఐతే దీనిపై మరో వెర్షన్ రష్మికకు సపోర్ట్ చేస్తున్న వారు ఉన్నారు. రష్మిక ఆ సినిమా చూసి ఉండకపోవచ్చు. ప్రస్తుతం ఆమె కూడా వరుస ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంది. అందుకే ఒకవేళ చూసే ఛాన్స్ రాకపోవచ్చని అంటున్నారు. రష్మిక మీద ఈమధ్య కాలంలో వచ్చిన ఫస్ట్ నెగిటివిటీ ఇదే. ఐతే అంతకుముందు రిషబ్ శెట్టి కూడా రష్మిక పేరు చెప్పకుండా మాట్లాడినందుకే రష్మిక ఇప్పుడు కాంతారా 1పై స్పందించడం లేదని అంటున్నారు.

ఈ వ్యవహారాలు అన్నీ కూడా రష్మిక ఇమేజ్ ని తగ్గించలేవు కానీ అనవసరమైన ఇష్యూస్ లో ఆమెను పెడుతున్నట్టు ఉంటుంది. ఇక లేటెస్ట్ గా రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ ఎంగేజ్మెంట్ జరిగింది. అఫీషియల్ గా ఇద్దరు చెప్పలేదు కానీ ఈ టైంలో రష్మికపై ఇలా కొన్ని పాజిటివ్, కొన్ని నెగిటివి వార్తలు రావడం కూడా ఆమెను కచ్చితంగా అప్సెట్ చేస్తాయని చెప్పొచ్చు. మొన్నటిదాకా ఆమెను ఆకాశాన్ని ఎత్తిన నెటిజెన్లు ఇప్పుడు కాంతారా 1 విషయంపై రష్మికను కార్నర్ చేయడం మాత్రం కరెక్ట్ కాదని కొందరు అంటున్నారు. మరి ఈ ఇష్యూస్ గురించి రష్మిక ఏదైనా రెస్పాండ్ అవుతుందా అన్నది చూడాలి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**